## డిజిటల్ ప్రయోగాల వినియోగంపై ఢిల్లీలో శిక్షణ.

రాయచోటి టౌన్ డిసెంబర్ 19 ప్రభాత వార్త



ఢిల్లీలోని ఎన్సీఈఆర్టీలో సాంఘిక శాస్త్ర బోధనలో అమలు పరుస్తున్న డిజిటల్ ప్రయోగాలు (వర్చువల్ ల్యాబ్స్) పై నిర్వహించిన శిక్షణలో డైట్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈనెల 18, 19 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ జాతీయ స్థాయి శిక్షణకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి మాస్టర్ ట్రైనర్లు హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డైట్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి ప్రసంగించారు. సాంఘిక శాస్త్ర బోధనలో డిజిటల్ ప్రయోగాల అమలు వల్ల పాఠ్యపుస్తకాలలోని కఠినమైన భావనలను విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. అలాగే బోధన-అభ్యాస ప్రక్రియ మరింత ఆసక్తికరంగా మారుతుందన్నారు. వర్చువల్ ల్యాబ్స్, యానిమేషన్లు, ఇంటరాక్టివ్ మ్యాప్స్, సిమ్యులేషన్ల ద్వారా భూగోళశాస్త్రం, చరిత్ర, పౌరశాస్త్రం, ఆర్థికశాస్త్రం వంటి అంశాలను విద్యార్థులు అనుభవాత్మకంగా (లెర్నింగ్ బై డూయింగ్) నేర్చుకునే అవకాశం లభిస్తుందని ఆయన వివరించారు. ఈ విధమైన డిజిటల్ బోధన పద్ధతులు విద్యార్థుల్లో విమర్శాత్మక ఆలోచనా నైపుణ్యాలను పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ అమరేంద్ర పి బెహరా, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రవీణ్ బింజా, ఎన్సీఈఆర్టీ లెక్చరర్లు, డైట్ లెక్చరర్లు పాల్గొన్నారు.


# కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 20 డిసెంబర్ 2025


## స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన

పీలేరు , డిసెంబర్ 19 ప్రభాతవార్త:

స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజలకు అవగాహన అవసరమని డిప్యూటీ హెచ్ఐవో కొండయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని తలపుల పీహెచ్‌సీ పరిధిలోని బోడినాయునిదొడ్డిలో స్క్రబ్టైఫస్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ వ్యాధి మూలాలు మన ప్రాంతాల్లోకి చేరకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పొలాల్లో. కొండప్రాంతాల్లో పని చేసేవారు మైట్స్ లార్వాలు కుట్టకుండా జాగ్రత్త వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ వో నాగముత్యం, సిబ్బంది. పాల్గొన్నారు.




# రాజంపేట జిల్లా కేంద్రం ఇచ్చేంతవరకు పోరాటం ఆగదు

### ప్రజా గర్జన లో కూటమి నేతలు... జనసంద్రమైన రాజంపేట... ప్రజా పోరాటానికి జై కొట్టిన జేఏసీ నేతలు



మీడియాతో మాట్లాడుతున్న శ్రీనివాసరాజు



మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు, పక్కనే నేతలు సాయి లోకేష్, శ్రీనివాసరాజు



సబ్ కలెక్టర్కు వినతిపత్రం అందజేస్తున్న కూటమినేతలు



చంద్రన్న, పవనన్న జిల్లా ఇవ్వాలని మహిళల వేడుకోలు



ర్యాలీలో పోటెత్తిన జనం

రాజంపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఎన్నికల సభలో నాటి తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు 26.4.2024 ఎక్కడైతే రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని ప్రకటించారో అక్కడి నుంచే ప్రజలు గర్జించారు. రాజంపేట జిల్లా కేంద్రం చేసేంతవరకు పోరాటం ఆగదని కూటమి నేతలు కూడా తేల్చి చెప్పారు. ప్రజా పోరాటానికి మేము సైతం అని జై కొట్టారు. రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ప్రజాగర్జనతో రాజంపేట జనసంద్రమైంది. విద్యార్థులు, ప్రజలు, మహిళలు వేలాదిగా తరలివచ్చారు. వుయ్ వాంట్ జస్టిస్, రాయచోటి వద్దు, రాజంపేట ముద్దు అంటూ నినాదాలు చేశారు. జిల్లా కేంద్రం కోసం ప్రజలు కదం తొక్కారు. పోరు బాటకు వెనకంజ వేసేదిలేదని తేల్చి చెప్పారు. ప్రజా పోరాటంతో తలొగ్గిన కూటమి నేతలు కూడా రాజంపేట జిల్లా కేంద్రం చేసేంతవరకు ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. రాయచోటి జిల్లా కేంద్రం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కూటమినేతలే వ్యతిరేకించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు హర్షించడం లేదని స్పష్టం చేశారు. చేసిన తప్పు సరిదిద్దుకోవాల్సిందేనని అప్పుడే ప్రజల భావోద్వేగాలు చల్లారుతాయన్నారు. మహిళా నేతలు చంద్రన్న, పవనన్న సంక్రాంతి కానుకగా మీరు నీ తోబుట్టువులకు జిల్లా కేంద్రాన్ని ఇవ్వండనీ వేడుకున్నారు. రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన ప్రజా గర్జనతో రాజంపేట జనసంద్రమైంది. వేలాదిగా ప్రజలు తరలి వచ్చారు. రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని మారుమోగేలా నినాదాలు చేశారు. మాకు న్యాయం కావాలంటూ నినదించారు. స్థానిక ఆర్టిసి బస్టాండ్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు వేలాదిమంది ప్రజలు ర్యాలీలో పాల్గొన్నారు. రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్రాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ తప్పిదాలే నేటి ప్రజా ఆందోళనకు కారణమన్నారు. నాడు రాజంపేట జిల్లా కేంద్రం చేయకుండా అన్నమయ్య పుట్టిన గడ్డను కాదని రాయచోటి జిల్లా కేంద్రం చేసి క్షమించరాని తప్పు చేశారని స్పష్టం చేశారు. నాటి తప్పిదాలకు కారణమైన ఎంపి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి జేఏసీతో కలిసి ఉద్యమంలో పాల్గొనాలని హితవు పలికారు. రాజంపేట జిల్లా కేంద్రం చేయాలనే డిమాండ్ కు టిడిపి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాజంపేట నియోజవర్గ జనసేన నేత ఎల్లటూరి శ్రీనివాసరాజు మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గాన్ని రెండు ముక్కలు చేశారని పేర్కొన్నారు మదనపల్లి ను జిల్లా కేంద్రంగా ప్రకటించి రాజంపేటను ప్రకటించకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు ఎంతో ఆవేదన చెందుతున్నారన్నారు. ప్రజలు హర్షించడం లేదని స్పష్టం చేశారు. ఆరు లక్షల మంది ఓటర్లు కాదని రెండున్నర లక్షల మంది ఓటర్ల కోసం ప్రభుత్వం రాజంపేటను జిల్లా కేంద్రం చేయకుండా ఉంటుందని తాను భావించడం లేదన్నారు. ఏది ఏమైనా కూటమి ప్రభుత్వం రాజంపేట జిల్లా కేంద్రం చేసేంతవరకు జేఏసీ పోరాటంలో భాగస్వాములై ఉంటామని స్పష్టం చేశారు. ప్రజల మనోభావాలను గౌరవించమని పేర్కొన్నారు. బిజెపి సీనియర్ నేత శ్రీశైలం ఆలయ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ అన్ని విధాల జిల్లా కేంద్రానికి అర్హత ఉన్న రాజంపేటకాదని రాయచోటిని కొనసాగించాలనీది మంచి నిర్ణయం కాదని తేల్చి చెప్పారు. బ్రిటిష్ కాలం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయంగా ,రైల్ కనెక్టివిటీ, ఏర్పోర్ట్ కనెక్టివిటీ, చెయ్యేరూ నది , ఆధ్యాత్మికంగా ఒంటిమిట్ట రామాలయం, సౌమ్యనాథ స్వామి ఆలయం, అత్తిరాల పుణ్య క్షేత్రం, భక్తకన్నప్ప జన్మస్థలం ఉన్న రాజంపేట జిల్లా కేంద్రానికి కరెక్ట్ అన్నారు. నాలుగు రోజుల క్రితం సీఎంను కలిసి రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని కోరడం జరిగిందన్నారు. సీఎం కూడా సానుకూలంగా స్పందించారని అన్నారు. ప్రజా గర్జనలో విద్యా సంస్థలు పాలుపంచుకున్నాయి ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్, జనసేన పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త అతికారి కృష్ణ,జేఏసీ నేతలు లక్ష్మీనారాయణ, పూల భాస్కర్, ప్రభాకర్ నాయుడు, మహిళా నేతలు శ్రీలత, వాణి, రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు, గీతాంజలి విద్యా సంస్థల అధినేత ఎస్వి రమణ, మన్నూరు సింగిల్ విండో చైర్మన్ మల్లగూరి సుబ్రహ్మణ్యం, డాక్టర్ నవీన్ బాసినేని వెంకటేశ్వర్లు, అబూబకర్, సమ్మెట శివప్రసాద్, మేడికొండ రవికుమార్, సుధాకర్,ఎద్దుల విజయసాగర్, సిపిఐ నేత చిట్వేలి రవి కుమార్, సిపిఎం నేత సికిందర్, వివిధ ప్రజాసంఘాల, కుల సంఘాల నేతలు , ఉద్యోగ సంఘాల నేతలు, వ్యాపార సంఘాల నేతలు,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటే ఇదేనా...?

### బురదమయమైన ఈరోడ్డుకు మోక్షమెప్పుడు

### పన్ను వసూళ్లపై ఉన్న శ్రద్ధ రహదారిపై లేకపోవడం బాధాకరం

బద్వేలు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :



పట్టణంలోని 12వ వార్డు శివానగర్ లోని రోడ్డు పరిస్థితి దయనీయంగా మారింది. ఇందులో ముఖ్యంగా అదే వీధిలోని రేకుల మసీదు పక్కనందులోని రహదారి మరింత అధ్వాన్న స్థితిలో ఉంటూ బురదమయమైంది. ఈ రహదారిలో వాహనదారులు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సివస్తోంది. వైసీపీ హయాంలో బద్వేలు అభివృద్ధికి దాదాపు 130 కోట్లు మంజూరు చేయగా ఆ నిధులను ఎక్కడెక్కడో ప్రజలు నివాసాలు లేనిచోట, నాయకులకు అవసరమైన చోట్ల రోడ్లు వేశారే తప్ప అధ్వాన్నంగా ఉన్నటువంటి ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న రహదారిలో రోడ్డు వేయకపోవడం బాధాకరమని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఈ ప్రాంతంలో దాదాపు 30 కుటుంబాల వారు నివాసం ఉంటున్నారు. పన్నుల కోసం పదేపదే ఇళ్లచుట్టూ తిరిగే మునిసిపాలిటీ సిబ్బందికి ఈ రోడ్ల దుస్థితి కనిపించడం లేదా అని స్థానికులు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. కనీసం కూటమి ప్రభుత్వంలో అయినా ఇక్కడ పరిస్థితి మారుతుంది అనుకుంటే ఇప్పటికీ అలాగే కొనసాగుతోంది. ఇక్కడ దారుణమైన విషయం ఏమిటంటే శివానగర్ చుట్టూపక్కల సిమెంటు రోడ్లు మంజూరు అయ్యాయి. కానీ మధ్యలో ఉన్న ఈ వీధి కి రోడ్డు కేటాయించకపోవడంలో అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయమై పలుమార్లు మున్సిపాలిటీ అధికారులు మరియు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యమని అంటున్నారు. ఇటీవల వచ్చిన మొంథా తుఫాన్ నేపథ్యంలో అక్కడి స్థానికులు బయటకు రావాలంటేనే బయపడే పరిస్థితి ఏర్పడింది. పలువురు వృద్ధులు మరియు చిన్నారులు కింద పడి గాయపడిన ఘటనలు అనేకరం ఉన్నాయి. అలాగే సంబంధిత రోడ్డు విషయమై నియోజకవర్గ యువనేత రితేష్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా రోడ్డు మంజూరు అయ్యేందుకు తమవంతు తోడ్పాటునందిస్తామన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి మా వీధికి రోడ్డును మంజూరుచేయించి ప్రజలను ఈ ఆవస్థ నుంచి తమను గట్టెకించాలని కోరుతున్నారు.

**రోడ్డుతో పాటు కాలువలు నిర్మాణం చేపట్టాలి:**



మున్సిపాలిటీ అదికారులకు పన్ను వసూళ్లపై ఉన్న శ్రద్ధ మా వీది రోడ్డుపై లేకపోవడం బాధాకరం ఎంతోమంది వాహనదారులు, వృద్ధులు, చిన్నారులు ఈ బురదమయమైన రోడ్డుపై పడి గాయాల పాలయ్యారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితిలో ఉన్నాం పలుమార్లు శివానగర్ వాసులందరం మున్సిపాలిటీ వద్దకు వెళ్లి మాగోడు వెళ్లబోసుకున్నా ఫలితం శూన్యం

**- నక్కల లక్షుమ్మ, శివానగర్, బద్వేలు**

## బి కొత్తకోటను గ్రేటర్ బెంగళూరుగా మారుస్తా : సాయి లోకేష్.

బి కొత్తకోట. డిసెంబర్ 19 ప్రభాతవార్త ః




తంబళ్లపల్లె నియోజకవర్గంలోని బి కొత్తకోట పట్టణం కర్ణాటక సరిహద్దులో ఉండి అభివృద్ధికి సంకేతంగా నిలిచిందని ఈ పట్టణాన్ని గ్రేటర్ బెంగళూరుగా మార్చడానికి కృషి చేస్తానని బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ హామీ ఇచ్చారు. శుక్రవారం ఆయన కామర్స్ అసోసియేషన్ తరపున బి కొత్తకోట అభివృద్ధిలో భాగంగా మండలంలోని పెద్దపాలెం గేట్ నుండి తాడి గొల్ల క్రాస్ కు అంతర్జాతీయ కారిడార్ తో జాతీయ రహదారి అనుసంధానించి జాతీయ రహదారిగా గుర్తింపుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కి వినతి పత్రం ఇచ్చినట్లు చెప్పారు. ఈ కారిడార్ తంబళ్లపల్లె అసెంబ్లీ నియోజకవర్గంలోని బి కొత్తకోట, పీటీఎం, ములకలచెరువు మండలాల నుండి కర్ణాటక రాష్ట్రం బంగారు పేట అసెంబ్లీకి అనుసంధానంగా ఉంటుందన్నారు. ఈ కారిడార్ తో ఇరు రాష్ట్రాల మధ్య వ్యాపారాలు, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి దిగుమతులు, సమన్వయం పెరుగుతుందన్నారు. ఈ అంతర్రాష్ట్ర రహదారి వల్ల ప్రయాణ దూరం తగ్గడంతో పాటు ట్రాఫిక్ సమస్య,వాహనాల రద్దీ తగ్గి ఇంధన పొదుపు, మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పెద్దపాలెం గేట్ ఏపీ ఎన్ హెచ్ 42 నుండి కర్ణాటక ఎస్ హెచ్ 82లో రోడ్డులోకి అనుసంధానంగా నిలుస్తుంది అన్నారు. ఈ కారిడార్ వలన వ్యాపార రంగం అభివృద్ధితోపాటు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని సూచించారు. అంతర్జాతీయ కారిడార్ సాధన కోసం కేంద్ర మంత్రి గడ్కరి తో పాటు కేంద్ర అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

## ముగిసిన వైవియూ ఇంటర్ యూనివర్సిటీ క్రీడా పోటీలు




ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :

యోగి వేమన యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులోని వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ నిర్వహిస్తున్న 2వ ఫేస్ ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ లో శుక్రవారం రెండవ రోజు నిర్వహించిన చదరంగం పోటీకి వివిధ కళాశాలకు చెందిన 22 మంది పురుషులు 13 మంది మహిళలు పాల్గొన్నారు. ఎంతో ఉత్కంఠంగా జరిగిన ఈ పోటీలలో విన్నర్ గా ప్రొద్దుటూరు వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థి వెంకటేష్ (2వ సంవత్సరం ఈసిఈ) మొదటి బహుమతి, అఫ్జల్ (సిఎస్ఈ 3వ సంవత్సరం) యస్. ర్. ఇంజనీరింగ్ కాలేజీ ద్వితీయ బహుమతి, 3వ బహుమతి ముస్కిన్ వల్లీ (1వ సంవత్సరం ఎం ఎస్సీ) యోగి వేమన యూనివర్సిటీ కడప నిలిచారు. అదే విధంగా గురువారం తొలి రోజు జరిగిన పోటీలలో విజయం సాధించిన జట్లకు ఫైనల్స్ నిర్వహించారు అందులో రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీ, ప్రొద్దుటూరు, 2వ బహుమతి శ్రీ సాయి డిగ్రీ కాలేజీ, రైల్వేకోడూరు. 3వ బహుమతి ఎస్ఎల్ఎస్ డిగ్రీ కాలేజీ పుల్లారెడ్డి పేట. **మహిళల వాలీబాల్:** 1వ. బహుమతి రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రొద్దుటూరు, 2వ బహుమతి వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రొద్దుటూరు, 3వ బహుమతి యోగి వేమన యూనివర్సిటీ కడప. **కబడ్డీ మెన్స్ :** 1వ.బహుమతి రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రొద్దుటూరు, 2వ.బహుమతి వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రొద్దుటూరు,3వ.బహుమతి ఎస్ఎల్ఎస్ డిగ్రీ కాలేజీ పుల్లారెడ్డి పేట **కబడ్డీ, మహిళలు :** 1వ బహుమతి రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రొద్దుటూరు, 2వ బహుమతి యోగి వేమన యూనివర్సిటీ కడప, 3వ బహుమతి వైఎస్సార్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రొద్దుటూరు. **కో కో మహిళలు.** 1వ బహుమతి రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రొద్దుటూరు, 2వ బహుమతి సిఎస్ఎస్సార్, ఎస్సార్ఆర్ఎం కాలేజీ కమలాపురం, 3వ బహుమతి యోగి వేమన యూనివర్సిటీ కడప **కో కో మెన్స్ :** 1వ బహుమతి రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రొద్దుటూరు, 2వ బహుమతి జీసిఎం (ఏ) కాలేజీ కడప, 3వ బహుమతి యోగి వేమన యూనివర్సిటీ కడప, **థగ్ ఆఫ్ వార్ మెన్స్** 1వ బహుమతి జీసిఎం (ఏ) కాలేజ్ కడప, 2వ బహుమతి ఎస్ఎల్ఎస్ డిగ్రీ కాలేజీ పుల్లారెడ్డి పేట,3వ బహుమతి సిఎస్ఎస్సార్, ఎస్సార్ఆర్ఎం కాలేజీ కమలాపురం. **టగ్ ఆఫ్ వార్ మహిళలు.** 1వ బహుమతి యోగి వేమన యూనివర్సిటీ కడప, 2వ బహుమతి ఎస్.కె.ఆర్ అండ్ ఎస్ కె ఆర్ డిగ్రీ కాలేజీ కడప, 3వ బహుమతి వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రొద్దుటూరు నిలిచారు. కాగా గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి కింద 5 వేల రూపాయలు, షీల్డ్, ప్రశంసాపత్రం అలాగే ద్వితీయ బహుమతి గా 3 వేల రూపాయలు, షీల్డ్, ప్రశంసాపత్రం, తృతీయ బహుమతి గా షీల్డ్, ప్రశంసాపత్రం లు వై. యస్. ర్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ ఆచార్య జి. జయచంద్రా రెడ్డి చేతులమీదగా క్రీడాకారులకు ప్రధానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకే కాకుండా ప్రతి ఒక్కరికీ కూడా క్రీడలు శారీరకంగా, మానసికంగా ఉపయోగ పడతాయని అలాగే విద్యార్థులకు సంబంధించి ముఖ్యంగా కాలేజీ అడ్మిషన్స్, ఉద్యోగాలలో ఈ క్రీడలు ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలుపుతూ క్రీడాకారులందరు ఓటమిని ఒక్క స్పిరిట్ గా తీసుకొని ముమ్ముందు వచ్చే అవకాశంనీ విజయంగా మలచుకోవాలని చెపుతూ అందరికి వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రొద్దుటూరు తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగి వేమన యూనివర్సిటీ కడప ఫిజికల్ డైరెక్టర్ రామ సుబ్బారెడ్డి, వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రొద్దుటూరు ఫిజికల్ డైరెక్టర్ ఎన్. రఘునాథ్ రెడ్డి పాల్గొనారు.

## వరదరారెడ్డి ప్రథమ చికిత్స కేంద్రం సీజ్

పెండ్లిమర్రి, డిసెంబరు 19 , ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలంలోని వెల్లటూరు గ్రామంలోని వరదారెడ్డి ఆర్ఎంపీ క్లినిక్ను సీజ్ చేసినట్లు మండల మెడికల్ ఆఫీసర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిధిలోని వెల్లటూరు గ్రామంలోని ప్రథమ చికిత్సా కేంద్రాలను మండల మెడికల్ ఆఫీసర్ ప్రసాద్ శుక్రవారం తమ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా వరదారెడ్డి ఆర్ఎంపీ క్లినిక్ను పరిశీలించగా అక్కడ రోగులకు గ్యాస్ ఇస్తూ వరదారెడ్డి ఉన్నట్లు గుర్తించామని మెడికల్ అధికారులు తెలిపారు. వైద్యం నిర్వహిస్తున్న భవనంలో భారీగా మందులు, ఇంజక్షన్లు, ఆక్సిజన్ సిలిండర్లు ఉన్నాయని వాటిని సీజ్ చేసి డీఎం హెచ్‌వోకు తెలిపామన్నారు.

## పోలీస్ స్టేషన్లో బైక్ ఆదృశ్యం?..

### దొంగ ఆచూకీ లేదు.. ద్విచక్ర వాహనం లేదు...

సంబేపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

సుమారు మూడు నెలల క్రితం తన ఇంట్లోకి ఎవరో వచ్చారని పోలీసులకు సమాచారం వెళ్ళింది. వెంటనే పోలీసులు స్పందించి ఆ ఇంటివద్దకు వచ్చి విచారించారు. అప్పటికే వచ్చిన ఆ వ్యక్తి పారిపోగా అతను తీసుకొచ్చిన ద్విచక్రవాహనాన్ని అక్కడే వదిలేసి వెళ్ళాడు. ఆ వాహనాన్ని పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ఇది జరిగి మూడు నెలలు పూర్తవుతున్నా దొంగ ఎవరు అనేది అలా ఉంచితే పోలీస్ స్టేషన్ కు తరలించిన ఆ ద్విచక్ర వాహనం ఇప్పుడు అక్కడ లేదు. ఏకంగా పోలీస్ స్టేషన్‌లో ఉంచిన బైక్ ఇప్పుడు కనపడడం లేదు. ఇంతకు స్టేషన్‌లో ఉంచిన ఆ బైక్ ఏమైనట్లు అని ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి రాగా ద్విచక్ర వాహనం ఏమైందో అనే విషయం తెలియరావడం లేదు. ఇదెక్కడో కాదు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి సమీపంలోని సంబేపల్లి మండల పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఘటన. మండల పరిధిలోని నారాయణ రెడ్డి గారి పల్లెకు చెందిన దేరంగుల నాగేశ్వర అనే వ్యక్తి ఇంట్లో (22/9/25 తేదీన) తెల్లవారుజామున ఏదో అలజడిగా ఉంటే లేచి చూడగా ఎవరో ఇంట్లోకి వచ్చినట్లు గుర్తించారు. వెంటనే ఎవరు అక్కడ అని నాగేశ్వర గట్టిగా అరిచారు అయినా ఎవరూ పలకలేదు. ఎవరో దొంగ వచ్చాడు అని గట్టిగా కేకలు వేయడంతో వచ్చిన ఆ దొంగ పారిపోయాడు. అయితే ముందుగా తనతో తీసుకొచ్చిన ద్విచక్ర వాహనం అక్కడే వదిలేసి పారిపోయాడు. ఈ విషయం వెంటనే సంబేపల్లి పోలీస్ స్టేషన్‌కు కాల్ చేసి చెప్పారు. ఆ వెంటనే నైట్ గస్తీలో తిరుగుతున్న ఇద్దరు పోలీసులు వారి ఇంటిదగ్గరకు వచ్చి విచారించారు. దొంగతనానికి వచ్చిన వ్యక్తి వదిలేసి వెళ్లిన ద్విచక్ర వాహనాన్ని సంబేపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అయితే ఇంత వరకు (మూడు నెలలు పూర్తవుతున్నా) ఆ సంఘటన గురించి ఎలాంటి విషయాలు తెలియలేదు. దొంగతనానికి వచ్చిన దొంగ ఆచూకీ అలా ఉంచితే అతను వదిలేసి వెళ్లిన ద్విచక్ర వాహనం పోలీస్ స్టేషన్ కు తరలించినప్పటికీ ద్విచక్ర వాహనం పోలీస్ స్టేషన్ లో లేకపోవడం గమనార్హం. దొంగతనానికి ప్రయత్నించి పట్టుబడిన ద్విచక్రవాహనం పోలీస్ స్టేషన్‌లో లేకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సహజంగా ఏదైనా వాహనం పట్టుబడితే దానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలి. ఇక్కడ అలా ఏమి జరగకుండా ఏకంగా పోలీస్ స్టేషన్ రికార్డులో కూడా పొందుపరచలేదు. పైగా ఆ ద్విచక్ర వాహనం ప్రస్తుతం పోలీస్ స్టేషన్‌లో లేదు. ఈ విషయం మండల కేంద్రంలో చర్చనీయాంశంగా మారడంతో ఆ కోణంలో విచారణ జరపగా పై విషయాలు తెలిశాయి. పోలీసు ఉన్నతాధికారులు ఈ విషయం పట్ల దృష్టి సారించి దొంగతనంలో పట్టుబడిన ద్విచక్ర వాహన విషయం నిజానిజాలు తెలుసుకొని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదే విషయం పట్ల సంబేపల్లి యస్ఐని వివరణ అడిగేందుకు ఫోన్ ద్వారా ప్రయత్నించగా సరైన సమాధానం చెప్పలేదు. ఒక్కసారి ఫోన్‌లో మాట్లాడితే ఆ విషయం దాటవేసే ప్రయత్నం చేశారు. పూర్తి సమాచారం కోసం పలుమార్లు ప్రయత్నిస్తే ఎస్ఐ అందుబాలోకి రాలేదు.

### ఉపయోగంలో లేని శాఖల అకౌంట్లను జిల్లా

## పరిపాలనకు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలి



రాయచోటి టౌన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి 10 సంవత్సరాల పైబడి క్లెయిమ్ చెయ్యని బ్యాంకు అకౌంట్ లోని నగదును జిల్లా పరిపాలనకు వినియోగించుకునేలా జిల్లా కలెక్టర్ అకౌంటు లోకి బదిలీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని వివిధ శాఖల జిల్లా అధికారులను మరియు వివిధ బ్యాంకుల ప్రతినిధులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అన్నమయ్య జిల్లాలోని వివిధ శాఖలకు సంబంధించి 10 సంవత్సరాల పైబడి క్లైమ్ చేయని బ్యాంక్ అకౌంట్ల పై జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ నిన్న జరిగిన ఐదవ కలెక్టర్ల సదస్సులో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పేర్కొన్న విధంగా మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి 10 సంవత్సరాల పైబడి ఉపయోగంలో లేని బ్యాంక్ అకౌంట్లోనే నగదును వెంటనే జిల్లా కలెక్టర్ పరిపాలనకు సంబంధించిన అకౌంట్ లోకి బదిలీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మొదటగా జిల్లాకు సంబంధించి 100 అకౌంటులను గుర్తించి బదిలీ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను మరియు బ్యాంకర్లను ఆదేశించారు. అనంతరం మిగిలిన అకౌంట్లకు సంబంధించి బదిలీ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సదరు అకౌంట్లను వినియోగించుకోకపోతే ఆర్బిఐ... నగదును డిపాజిటర్ల అవగాహన మరియు విద్యకు వినియోగించుకుంటారని కాబట్టి జిల్లా పరిపాలనకు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశించారు.

# సమావేశం జయప్రదం చేయండి

పీలేరు డిసెంబర్ 19 ప్రభాతవార్త:

పీలేరులో ఈ నెల 21న జరగనున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం పీలేరు తాలూకా అధ్యక్షులు వగళ్ళ చంద్రారెడ్డి, కార్యదర్శి ఎర్రమరాజు, కోశాధికారి పి. కృష్ణయ్య, సభ్యులు ఎన్. రాజారెడ్డి శుక్రవారం ఓ సంయుక్త ప్రకటనలో కోరారు. 21న ఆదివారం స్థానిక ప్రియదర్శిని జూనియర్ కళాశాలలో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నిక, సీనియర్ సిటిజన్ల సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. అనంతరం జరిగే సమావేశంలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న తమ ప్రధాన సమస్యలైన డీఏల మంజూరు, నూతన పిఆర్సీతో పాటు రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక బకాయిల మంజూరు, వంటి పలు సమస్యలపై చర్చించడం జరుగుతుందని తెలియజేశారు. కావున పెన్షనర్లందరూ సమయానికి కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

# ఘనంగా ప్రజాదర్బార్

పెండ్లిమర్రి, డిసెంబరు 19 , ప్రభాతవార్త:



చెన్నూరు మండలంలోని మండల ప్రజా పరిషత్ సభాభవనంలో శుక్రవారం ప్రజా దర్బార్ (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకొని అనంతరం అధికారులతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్యలైనా త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇంటి పరిసర ప్రాంతాలు, రోడ్లు శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండల అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధిహామీలో మార్పు విరమించుకోవాలి

బద్వేలు, డిసెంబర్19 (ప్రభాతవార్త):

ఉపాధిహామీలో మార్పు విరమించుకోకపోతే ఎన్డీఏ ప్రభుత్వ పతనం తప్పదని సీపీఐఎంఎల్ లిబరేషన్ స్టాండింగ్ కమిటి మెంబర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వామపక్షాల ఒత్తిడి ఫలితంగా రూపుదిద్దుకున్న మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధిహామి చట్టం కేంద్రప్రభుత్వం దానిని వికసిత్ భారత్ గ్యారంటి పేరుతో మారుస్తూ ఉపాధి హామి పథకానికి రాంరాం పలుకుతోందన్నారు. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారని, డిమాండ్ ను బట్టి ఉపాధి కల్పించే విధానం మార్చివేసి సప్లయ్ ని బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమేనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు జకరయ్య, ఏరియా కమిటి సభ్యులు బాబు తదితరులుపాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేద్దాం

పులివెందుల, డిసెంబర్ 19, ప్రభాత వార్త :

మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా పట్టణంలో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరాన్ని వైఎస్సార్సీపీ గ్రామ, మండల,నియోజకవర్గ స్థాయి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులు అందరూ కలిసి సమష్టిగా విజయవంతం చేయాలి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. డిసెంబర్ 21వ తేదీ అనగా ఆదివారం భాకరాపురం లోని వైఎస్సార్ ఆడిటోరియం నందు మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

# పల్స్ పోలియో ఐఈసీ మెటీరియల్ పంపిణీ



బద్వేలు అర్బన్ ,డిసెంబర్ 19,, ప్రభాతవార్త

బద్వేల్ మండలం తొట్టి గారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి శుక్రవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు పల్స్ పోలియో ఐఈసీ మెటీరియల్ మరియు బ్యానర్లను సచివాలయాలకు పంపిణీ చేసి డిస్ప్లే చేయించారు. ఈ కార్యక్రమం డాక్టర్ జి. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ 21వ తేదీన బూత్ స్థాయిలో పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. అలాగే 22, 23 తేదీలలో బృందాలుగా విభజించి ప్రతి ఇంటిని సందర్శించి సర్వే నిర్వహించడం ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె. వినయ్ కుమార్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ సౌమ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రావతి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంగయ్యతో పాటు పల్స్ పోలియో సూపర్వైజర్లు వి. జనార్దన్ రావు, శ్రీరాములయ్య, లక్ష్మీదేవి, వాణిశ్రీ, నాగమ్మ, చైతన్య, పద్మావతి మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# హత్య కేసులో ముద్దాయికి యావజ్జీవ కారాగారశిక్ష

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 19, ప్రభాతవార్త:

మంచిగా ప్రవర్తించమని చెప్పినందుకు సమీప బంధువును హత్య చేసిన కేసులో ముద్దాయి ఇల్లూరు నాగరాజు అలియాస్ ఉపేంద్ర(28)కి శుక్రవారం ప్రొద్దుటూరు సెకెండ్ ఏడీజే కోర్టు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.10వేలు జరిమానా విధించడం జరిగింది. జమ్మలమడుగు మండలం గొరిగెనూరు గ్రామంలో ఫిర్యాది బంధువు అయిన హతుడు నరసింహుడును ఆహ్వానించినట్లు ఇదే కార్యక్రమానికి ఫిర్యాది ఇంటికి సమీపంలో ఉన్న వెంకటరాముడు అల్లుడు అయిన ముద్దాయి నాగరాజు అలియాస్ ఉపేంద్ర కూడా హాజరయ్యాడు. హతుడు నరసింహుడు నాగరాజును మద్యం సేవించడం ఎందుకని హితవు మాటలు చెప్పి మందలించాడు. అది మనసులో పెట్టుకొని హత్య చేయడం జరిగింది. మృతుని భార్య మిద్దె లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు అప్పటి జమ్మలమడుగు అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి విచారణ చేసి ముద్దాయిని అరెస్టు చేసి ఛార్జిషీట్ కోర్టులో దాఖలు చేశారు. ఈ కేసులో అడిషనల్ పీపీ మార్తల సుధాకర్‌రెడ్డి తన బలమైన వాదనలతో ముద్దాయికి శిక్ష పడేలా కృషి చేశారు. ప్రస్తుత జమ్మలమడుగు సీఐ నరేష్‌బాబు కోర్టు మానిటరింగ్ సెల్ హెచ్‌సీ నాగరాజు మరియు జమ్మలమడుగు కోర్టు కానిస్టేబుల్ మహబూబ్‌బాషా సరైన సమయంలో సాక్షులను కోర్టులో హాజరుపరిచి ముద్దాయికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అభినందించారు.

# చిన్నచౌకు పీఎస్‌ను వార్షిక తనిఖీ

కడప క్రైం, డిసెంబరు 19, ప్రభాతవార్త:

చిన్నచౌకు పోలీసు స్టేషన్‌ను శుక్రవారం కడప డీఎస్పీ ఎ.వెంకటేశ్వర్లు వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ ప్రాంగణం, లాకప్స్, రికార్డులు, కేస్ డైరీ(సీడీ) ఫైళ్లను సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్ సిబ్బందితో మాట్లాడి విధుల నిర్వహణలో మరింత క్రమశిక్షణ, పారదర్శకతతో, ప్రజా సేవా దృక్పథంతో పని చేయాలని సీఐ ఓబులేసుకు సూచించారు. పోలీసు స్టేషన్‌లో భద్రత, రికార్డుల నిర్వహణ, సాంకేతిక వనరుల వినియోగం, ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అలాగే ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నచౌకు సీఐ ఓబులేసు, ఎస్సైలు రాజరాజేశ్వరరెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఏఆర్ కానిస్టేబుల్ మహేశ్వర్‌రెడ్డి మృతి

కడప క్రైం, డిసెంబరు 19, ప్రభాతవార్త:

కడప జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఆర్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బి.మహేశ్వర్‌రెడ్డి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఏఆర్‌పీసీ మహేశ్వర్‌రెడ్డి మృతి పట్ల జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే సిబ్బంది అకాల మరణం పొందడం బాధాకరమన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆర్ఐ శివరాముడు మహేశ్వర్‌రెడ్డి స్వగృహం కడప నగరం రవీంద్ర నగర్‌లో పార్థివ దేహానికి పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు.

# సీఎం సహాయనిది పేదలకు వరం

వేంపల్లి: డిసెంబర్ 19 (ప్రభాత వార్త)



సీఎం సహాయ నిధి పేదల కుటుంబాలకు వరమని స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్ అన్నారు. స్థానిక పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆఫ్రిజా అను మహిళ అనారోగ్యం సంబంధించి వారి కుటుంబ సభ్యులైన కొమ్మది షరీఫ్ అయినటువంటి లబ్ధిదారులకు ఐదు లక్షల 70 వేల రూపాయల చెక్కు స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఈ సహాయనిదికి తోడ్పడిన ముఖ్యమంత్రికి నియోజకవర్గ ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డికి,వేంపల్లి పరిశీలకుడు అంజుగుట్ట రఘునాథరెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్ మాట్లాడుతూ పేదల కుటుంబాలకు చెందినవారు అనారోగ్యం పాలైతే ఎంతో ఇబ్బందులు పడుతున్నారో తనుకు తెలుసుఅన్నారు. ప్రజల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని గమనించగలరు అన్నారు. ప్రతి కుటుంబం ఆనందంగా ఉండడమే ప్రభుత్వ దయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్,షరీఫ్, రాము పాల్గొన్నారు.

# మహిళల సంరక్షణే పోలీసుల ధ్యేయం

వేంపల్లె:డిసెంబర్ 19:(ప్రభాత వార్త)



మహిళల బధ్రత, సంరక్షణే పోలీసుల ధ్యేయమని పులివెందుల డిఎస్పీ బి.మురళీ నాయక్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక క్రిస్టియన్ కాలనీలో మహిళా బధ్రత, సైబర్ క్రైమ్, తదితర అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వివిధ చట్టాలపై అవగాహన కలిగిండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, జూదానికీ దూరంగా మెలగాలని సూచనలు చేశారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇతరులకు వీటిపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె సీఐ టి. నరసింహులు, తిరుపాల్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# బద్వేల్‌లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలి

బద్వేలు అర్బన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త

బద్వేలు పట్టణంలో తక్షణమే ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పెద్దులపల్లి బాలు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బద్వేలు మున్సిపాలిటీగా ఏర్పాటైన తర్వాత పట్టణం అభివృద్ధి చెందుతున్నప్పటికీ, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మీడియా మిత్రులకు సరైన సమావేశ స్థలం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన తెలిపారు. రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ అంశంపై అధికారులు తక్షణమే నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు మునిరత్నం, డిహెచ్‌పిఎస్ నాయకులు రవణ, చంద్ర రమణ తదితరులు పాల్గొన్నారు.

# చట్టపరంగా భూమిని అందించటమే తన లక్ష్యం

మైదుకూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త:



చట్టపరంగా భూమిని అందించడమే తన లక్ష్యమని అందులో భాగంగా కడప ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రెవిన్యూ ఉన్నతాధికారులతో మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇప్పటి వరకు పూర్తి చేసిన భూ సర్వే వివరాలు, బ్రహ్మంగారి మఠం మండలం నందు చేపట్టిన బోగస్ ఆన్లైన్ భూముల గుర్తింపు ప్రక్రియ యొక్క పురోగతి మీద రెవిన్యూ అధికారులతో చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా బద్వేల్ రెవిన్యూ డివిజన్ ఆఫీసర్ చంద్ర మోహన్ వివరిస్తూ ఇప్పటికే చాలా గ్రామాలలో ఫీల్డ్ వర్క్ మొదలుపెట్టి, పూర్తి చేయటం జరిగిందని చాల రెవిన్యూ గ్రామాలలో ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకొని, దొంగ పత్రాలు సృష్టించి సాగులో ఉన్నారని, అలాంటి వారిని గుర్తించటం జరిగిందని,ప్రతి సర్వే నెంబర్ ను క్షున్నంగా పరిశీలన చేసి ఇప్పటి వరకు చేపట్టిన భూ పరిశీలన వివరాలను ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా, అర్హులకు అన్యాయం జరగకుండా, నిష్పక్షపాతంగా ఈ ప్రక్రియ ఈ నెలాఖరు లోపు పూర్తి చేస్తామని తెలిపారు.ఈ బృహత్తర కార్యక్రమం వలన భూమి లేని నిరుపేదలకు, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ భూమిని చట్టపరంగా పంచటమే తన లక్ష్యమని భూమి లేని నిరుపేదలను గుర్తించే ప్రక్రియ కూడా అతి త్వరలో గ్రామ సభలు మొదలు పెట్టి గుర్తించటం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలియజేసినట్లు తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ శిరీషా, ఎమ్మార్వో కార్తీక్ మరియు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# కారు ద్విచక్ర వాహనం డి - ఇద్దరికి తీవ్ర గాయాలు

పీలేరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

కారు ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో భార్యభర్తలకు తీవ్ర గాయాలైన సంఘటన పీలేరు శివారు ప్రాంతం బోడుమల్లువారిపల్లె సమీపంలో చోటు చేసుకుంది. వివరాలు ...నుండుపల్లె మండలం గొల్లపల్లెకు చెందిన ఆనంద్ (30), భార్య శ్రావణి (27) పీలేరులో టీ హోటల్ పెట్టుకుని జీవనం సాగించేవారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం భార్యభర్తల తోపాటు కుమారుడు అభయ్ కుమార్ ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి బయలుదేరారు. హైదరాబాద్ నుంచి కాణిపాకం వెలుతున్న కారు బోడుమల్లువారిపల్లె వద్ద ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో భార్యభర్తలిరువురూ తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరినీ చికిత్స నిమిత్తం పీలేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు.

# పల్స్ పోలియో గోడ పత్రాలు విడుదల

కాశి నాయన, డిసెంబర్ 19 ప్రభాతవార్త:



ఈ నెల 21 వ తేదీన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని కలస పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా. శైలజ , డా. సాయి తేజ గరులు తెలిపారు. పల్స్ పోలియోకు సంబంధించిన గోడ పత్రాలు, బ్యానర్స్ విడుదల చేసి అన్ని గ్రామాలకు పంపిణీ చేశారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమానికి 0 నుండి 5సంవత్సరాల లోపు పిల్లలను 2841 మందిని గుర్తించమని మొత్తం 40 పోలియో బూత్ లు ఏర్పాటు చేశామని 160 మంది బూత్ స్థాయి సిబ్బందిని నియమించామని తమ పిల్లలకు తప్పక ఈ రెండు పోలియో చుక్కలు వేయించి ఈ పోలియో నిర్మూలించాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి వెంకటసుబ్బమ్మ, రూట్‌సూపర్ వైజర్స్ రామ తీర్థం, నవీన్ కుమార్, శ్రీను, ఆశలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువుల షాపులు తనిఖీ

పోరుమామిళ్ల రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

మండలంలోని ఎరువుల దుకాణాలను శుక్రవారం మైదుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణమూర్తి, స్థానిక మండల వ్యవసాయ అధికారి చంద్ర మోహన్‌రెడ్డిలు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేనటువంటి ట్రిపుల్ సూపర్ పాస్ఫేట్, యూరియా, 20 .20.0.13 నిల్వలను గుర్తించి ఈ ఎరువులకు స్టాప్ సేల్స్ ఇవ్వడం జరిగింది .వీటి విలువ 5,13,450 రూపాయలు ఎవరైనా దుకాణదారులు సరైన పత్రాలు, లైసెన్స్ లేకుండా ఎరువులను విక్రయించినచో చట్ట పరమైన చర్యలు తీసుకోబడునని తెలియ చేశారు.

# కౌన్సిల్ సమావేశం జయప్రదం చేయండి

పీలేరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త:



ఈ నెల 21న స్థానిక ఎస్వీఎస్ఎస్ కల్యాణ మండపంలో నిర్వహించన్న యూటీఎఫ్ 4వ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ శాఖ జిల్లా సహాధ్యక్షులు శివారెడ్డి కోరారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లె, రాజంపేట, రాయచోటి, పీలేరు డివిజన్ల నుంచి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి చంద్రశేఖర్, కార్యదర్శి అక్రమ్ బాషా, ఉపాధ్యాయులు సుధాకర్, విశ్వనాథరెడ్డి, వెంకటరమణారెడ్డి, అభ్రోజ్వల పాల్గొన్నారు.

# పల్స్ పోలియోను విజయవంతం చేయండి

బ్రహ్మంగారిమఠం డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండలంలో ఈనెల 21,22,23న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సంపత్ కుమార్ వైద్య సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డల నుంచి,05 ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి,వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పల్స్ పోలియో బూతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని,అలాగే పల్స్ పోలియో చుక్కల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.

# నగర అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

కడప కార్పొరేషన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

కడప నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు, రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి కృషి చేస్తున్నారని అమోఘమని 28 వ డివిజన్ తెదేపా నాయకులు బి.అబ్దుల్లా అన్నారు. శుక్రవారం కడపలో అబ్దుల్లా పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని 28 వ డివిజన్ బళ్లారి రోడ్డు, స్టార్టర్ హౌస్ వద్ద నుండి, రోడ్డు మరమ్మత్తులు చేపడుతున్నామని తెలిపారు. ఎంతో రద్దీగా ఉండే మేకల దొడ్డి ప్రాంతంలో రోడ్డు మరమ్మత్తులు నోచుకోక ప్రజల ఇబ్బంది పడుతూ ఉండేవారని తెలిపారు. ప్రజల ఇబ్బందిని, సమస్యలను కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వివరిస్తే.. వెంటనే ఎమ్మెల్యే స్పందించి సమస్య పరిష్కారానికి పాటుపడుతున్నారని కొనియాడారు. గత వైసిపి ప్రభుత్వం లో రోడ్ల మరమ్మతుకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పరిపాలన ప్రజలకు అందుబాటులో ఉందన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన వెంటనే అధికారులు కూడా స్పందిస్తున్నారని తెలిపారు.

# పశువైద్య కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు

ప్రొద్దుటూరు అర్బన్ డిసెంబర్ 19 తర్వాత వార్త




గోపవరం సమీపంలోని స్థానిక పశు వైద్య కళాశాల నందు శుక్రవారం కళాశాల 13వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఓఎస్ఏ డాక్టర్ రాజ కిషోర్ వార్షికోత్సవానికి వచ్చిన అతిథులు అందరికీ ఆహ్వానం పలికారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు గురించి వివరించారు. తదుపరి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస ప్రసాద్ కళాశాలలో గత సంవత్సరం రోజులుగా జరిగినటువంటి వార్షిక నివేదికను అలాగే కళాశాలలో ఉన్న వివిధ వసతుల గురించి,కళాశాల పురోగతి గురించి వివరించారు. తదుపరి కళాశాల 10 సంవత్సరాల నివేదికను ఒక మ్యాగజైన్ రూపంలో అతిథుల చేత విడుదల చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి నుంచి విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ జే.వి రమణ విశ్వవిద్యాలయ పరిధిలో ప్రొద్దుటూరు కళాశాలకు ఉన్న గుర్తింపును, ఇక్కడ జరుగుతున్న వివిధ పరిశోధనలు విస్తరణ విభాగం ప్రజలకు ఎంత చేరువుగా ఉందో తెలిపారు. తదుపరి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.తర్వాత జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ కళలను ప్రదర్శించి అధ్యాపకులచే మెప్పు పొందారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ చట్టం సవరణ నిరసిస్తూ ధర్నా.

చిట్వేలి, డిసెంబర్ 19, ప్రభాతవార్త:



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశపెట్టిన ఉపాధి హామీ చట్టం సవరణ ఉపసంహరించాలని కోరుతూ సిఐటియు, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో సంయుక్తంగా శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఎంపీడీవో శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, పందికాళ్ళ మణి మాట్లాడుతూ, స్వాతంత్ర ఉద్యమం లో పనిచేసిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం అన్యాయమన్నారు. యధావిదంగా ఉంచాలన్నారు. వ్యవసాయ కూలీలతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది, వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్, వై సుజాత, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు, ఆనందయ్య, బురాన్, శంకరమ్మ,రైతు సంఘం వలిమి నాగయ్య, నారాయణ, మహిళా సంఘం అంబోరి సుజాతమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ల నాయకుడు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్‌పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కలికిరి, డిసెంబరు 19 , ప్రభాతవార్త:

మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న చిన్నారులకు ఈ నెల 21 ఆదివారం పల్స్‌పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని మేడికుర్తి పీహెచ్‌సీ వైద్యాధికారిని కావ్యగంధ తెలిపారు. మేడికుర్తి ఆరోగ్య కేంద్రం పరిధిలో 6118 మంది చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. 21వ తేదీ పోలింగ్ బూతుల వద్ద అప్పుడే పుట్టిన శిశువు నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. 22, 23 తేదీల్లో ఆశా కార్యకర్తలు అంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్తలు ఆదివారం వేయించుకోని వారికి వేయడం జరుగుతుందన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతానికి ఆయా పంచాయతీల ప్రజా ప్రతినిధులు, ప్రజలు వైద్య సిబ్బందికి సహకరించాలని వైద్యాధికారిణి కావ్యగంధ కోరారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తా

పులివెందుల ,డిసెంబర్ 19, ప్రభాత వార్త :



పులివెందులలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పులివెం దులలో నాయకులతో, కార్యకర్తలను సమన్వయ పరచుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని,పులివెందులలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని పులివెందుల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు విజయ పేర్కొన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ పులివెందుల రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిల ఆదేశాల మేరకు పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ధ్రువ కుమార్ రెడ్డి ఆలోచనల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామ న్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అనీ నాయకులు ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల కోసం నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్య స్థాపనే కాం గ్రెస్ లక్ష్యమని కృషి చేస్తామని తెలిపారు.

# గురు చరణ్‌కు మొదటి బహుమతి

పీలేరు డిసెంబర్ 19 ప్రభాతవార్త:




ఈనెల 14 నుండి 20 వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు పీలేరు డివిజన్ స్థాయిలో ఏపీఎస్పీడీసీఎల్ విద్యుత్ అధికారుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీలేరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. అందులో భాగంగా కలికిరి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో ఇంధన పొదుపు రాత పరీక్షల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తీర్ణత సాధించి మొదటి బహుమానం ఎస్. గురు చరణ్ కు ఏపీఎస్పీడీసీఎల్ పీలేరు డివిజన్ ఈ ఈ చంద్రశేఖర్ రెడ్డి, ప్రభుత్వ పాలిటెక్నికల్ కాలేజ్ హెచ్ఎం, పీలేరు ఏపీఎస్పీడీసీఎల్ ఏ ఈ ఖాదర్ ఇలాహి చేతుల మీదుగా అందజేశారు. ఈ ఈ చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు విద్య,ఆటల పోటీలు, పరీక్షలతో పాటు అన్ని రంగాల్లో ముందు వరుసలో రాణించాలని ఆయన సూచించారు.

# ఎస్సే రైటింగ్ పోటీలో ఉత్తమ ప్రదర్శన



రామసముద్రం డిసెంబర్ 19 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా జాతీయ వినియోగ దారుల దినోత్సవం సందర్భంగా జడ్పీ హైస్కూల్ లో ఎం ఈ ఓ హేమలత, ఆంజనేయులు ఆధ్వర్యంలో హెచ్ ఎం చిట్టి బాబు పర్యవేక్షణలో శుక్రవారం జరిగిన ఎస్సే రైటింగ్ పరీక్షల్లో మట్లవారిపల్లె హైస్కూల్ విద్యార్థులు 8 వ తరగతి చదువుతున్న ఎస్ జాహ్నవి మొదటిస్థానం ద్వితీయ స్థానంలో ఎస్. సుప్రియ అలాగే వక్తృత్వ పోటీలో 10వ తరగతి చదువుతున్న వై సాత్విక మొదటి స్థానంలో విజేతలు గా సెలెక్ట్ కావడంతో వీరు అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆదివారం జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. మండలంలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ఎం ఈ ఓ హేమలత ఎం ఈ ఓ 2ఆంజనేయులు రామసముద్రం హెచ్ ఎం చిట్టిబాబు, మట్లవారిపల్లె హెచ్ ఎం వెంకటరమణనాయుడు, వెంకటరమణ,అన్వర్ బాషా, సందీప్, పవన్,సి ఆర్ పి దామోదర్ ఉపాధ్యాయులు, సహతోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# బంగారు షాపుల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరి

కలికిరి, డిసెంబరు 19 , ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఉన్న బంగారు షాపుల యజమానులు అదే విధంగా పాన్ బ్రోకర్ దుకాణాల యజమానులు తమ షాపుల వద్ద సీసీ కెమెరాలు కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని కలికిరి సీఐ ఎ.రామచంద్ర దుకాణాదారులకు సూచించారు. శుక్రవారం పోలీసు స్టేషన్ ఆవరణంలో బంగారు షాపుల యజమానులతో సీఐ సమావేశం ఏర్పాటు చేశారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునిబిల్లి ఆదేశాల మేరకు డీఎస్పీ ఎంఆర్ కృష్ణమోహన్ పర్యవేక్షణలో ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన చోరీలు అరికట్టవచ్చన్నారు. చోరీలకు పాల్పడే వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకొనే అవకాశం ఉంటుందన్నారు. అలాగే పాన్ బ్రోకర్ దుకాణాదారులు తమ షాపులలో బంగారు కుదువ పెట్టుకునేప్పుడు స్థానికుల వస్తువులే కుదువ పెట్టుకోవాలని అప్పుడే వారికి సంబంధించిన సమాచారాన్ని రికార్డులో నమోదు చేసుకోవాలన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు బంగారు షాపుల వద్ద బంగారు నగలు అమ్మేందుకు వస్తే కచ్చితంగా పోలీసులకు దుకాణాదారులు సమాచారం అందించాలన్నారు. షాపుల వద్ద రాత్రివేళల్లో వాచ్‌మెన్లను నియమించుకోవాలన్నారు. రాత్రివేళల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ పేర్కొన్నారు. ఈ సమావేశంలో హెడ్‌కానిస్టేబుల్ మదన మోహన్‌రెడ్డి, కానిస్టేబుల్ విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

కలికిరి, డిసెంబరు 19 , ప్రభాతవార్త:



కలికిరి మండలం మేడికుర్తికి చెందిన ఆటో డ్రైవర్ గౌస్‌మునీర్ తన నిజాయితీనిచాటుకొని శభాష్ డ్రైవర్ అంటూ పలువురితో ప్రశంసలు పొందారు. కడప జిల్లా చాపాడు మండలం వెంగిమాల్ గ్రామానికి చెందిన ఎస్.దర్బార్ భార్య మున్ని అనే మహిళ కలికిరి మదరసా వద్దకు వచ్చి మదనపల్లె వెళ్లేందుకు కలికిరి బస్టాప్ వద్ద తని పరుసు పోగొట్టుకొని తొందరలో బస్సు ఎక్కి వెళ్లింది. కొంత దూరం వెళ్లిన తరువాత చూసుకొని పరుసు పోయిందని గుర్తించి తిరిగి వచ్చి గస్తీ నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బాబేషావలీకి సమాచారం అందించింది. దీంతో కానిస్టేబుల్ బాబేషావలీకి , హోంగార్డు రామాంజులు పరుసు గురించి ఆరా తీస్తుండగా మేడికుర్తించిన చెందిన ఆటో డ్రైవర్ గౌస్‌మునీర్ తనకు పరుసు దొరికిందని ఆ పరుసును పోలీసులకు ఇవ్వడం జరిగింది. ఆ పరుసులో 30 గ్రాములు వెండి మెట్టెలు, నగదు ఉంది. నిజాయితీగా తనకు దొరికిన పరుసును పోలీసులకు అప్పగించడంతో పలువురు డ్రైవర్‌ను అభినందించారు. గతంలో కూడా డ్రైవర్ పేద ప్రయానికుల పట్ల, వృద్దుల పట్ల ఎంతో అభిమానం చూపిస్తూ వారిని ఆటోలలో ఉచితంగా వారి గ్రామాలకు చేరవేసేవాడు. మరోసారి తనకు దొరికిన పరుసును పోలీసులకు అందించి ప్రశంసలు పొందాడు. ఆ పరుసును పోలీసులు ఆ మహిళకు అందజేశారు.

# నేడే కలికిరిలో సామిత్వ గ్రామసభ

కలికిరి, డిసెంబరు 19 , ప్రభాతవార్త:

కలికిరి మేజర్ పంచాయతీ కలికిరి రెడ్డివారి రెవెన్యూ గ్రామానికి సంబంధించి కలికిరి సచివాలయం-4లో శనివారం ఉదయం సామిత్వ గ్రామసభ జరుగుతుందని కలికిరి మేజర్ పంచాయతీ ఈవో అశోక్ తెలిపారు. ఈ గ్రామసభను రెడ్డివారిపల్లి రెవెన్యూ గ్రామానికి సంబంధించిన ప్రజలు సభకు హాజరై సద్వినియోగంచేసుకోవాలని ఈవో కోరారు.

# ఏపీఎస్ ఆర్టీసీ కార్గో విభాగం

పోరుమామిళ్ల రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:




ఏపీఎస్ ఆర్టీసీ కార్గో విభాగం ఈనెల 20వ తేదీ 2025, నుండి2026 జనవరి 19వ తారీకు వరకు డోర్ డెలివరీ మాసోత్సవాన్ని జరుపుతోంది రాష్ట్రంలోని 84 ముఖ్య పట్టణాలు లో పది కిలోమీటర్ల లోపు 50 కేజీల వరకు వస్తువులను మీ ఇంటి వద్దకే చేరవేసే బృహత్తరమైన కార్యక్రమానికి ఏపీఎస్‌ఆర్టీసీ శ్రీకారం చుట్టింది. ఈ అవకాశాన్ని పోరుమామిళ్ల ప్రాంత ప్రజలు ఉద్యోగస్తులు, విద్యార్థులు వ్యాపారస్తులు ఇతర ప్రభుత్వ రంగ కార్యాలయాల ఉద్యోగులు రైతులు ఆస్పత్రులు తదితర అన్ని వర్గాల ప్రజలు ఈ డోర్ డెలివరీ సౌకర్యాన్ని వినియోగించుకుంటారని ఏపీఎస్ ఆర్టీసీ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో ముందుకు తీసుకుపోతారని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బోస్ , టిడిపి నాయకులు చంద్రాయుడు కార్గో సిబ్బంది బద్వేల్ డిపో విజిలెన్స్ డిపార్ట్మెంట్ హెడ్ కానిస్టేబుల్ చెంచిరెడ్డి, ఏపీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొని డోర్ డెలివరీ మాసోత్సవ కరపత్రాలను విడుదల చేశారు.

## సిద్ధవటం, కడపలో అంతర్భాగమే

సిద్ధవటం, డిసెంబర్ 19 ప్రభాతవార్త



సిద్ధవటం కడప జిల్లాలో అంతర్భాగమే అని ఎట్టి పరిస్థితుల్లో రాయచోటి జిల్లాలో విలీనం అయ్యే ప్రసక్తే లేదని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన సిద్ధవటం, తాసిల్దార్ కార్యాలయం ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో మండల సాధన కొరకై 10 వ రోజు రిలే నిరాహార దీక్షకు రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధవటం, నుండి కాలినడకన నడిచి వస్తే ఒక గంట లోపల కడపకు చేరుకోచ్చని రాయచోటికి బస్సులో వెళ్లాలంటే రెండు గంటలు పైబడి సమయం అవుతుందని భౌగోళికంగా ప్రజల అభిప్రాయం మేరకే విభజన జరగాలి తప్ప అధికారులు పరిశీలించి ప్రజల అభ్యంతరాలు దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపే బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ దృష్టికి సోమవారం మరోసారి తీసుకెళ్తామన్నారు. జేఏసీ కమిటీ సభ్యులు పిలుపుమేరకు 22 న తలపెట్టిన చలో కలెక్టరేట్ జెండా ఆవిష్కరించి ఆటో ర్యాలీని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధంపై అవగాహన కార్యక్రమం

రామసముద్రం డిసెంబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని చొక్కాండ్లపల్లె గ్రామ పంచాయతీలో డోర్ టూ డోర్ గార్బేజ్ కలెక్షన్ కార్యక్రమాన్ని గ్రీన్ అంబాసిడర్లు ద్వారా నిర్వహించారు. ప్రజలకు చెత్తను వేరు చేసి ఇవ్వడం, పరిశుభ్రత ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాన్ని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గఫూర్, పంచాయతీ కార్యదర్శి భానుమూర్తి గ్రీన్ అంబాసి దర్లు పాల్గొన్నారు.

## హిందూ-ముస్లిం ఐక్యత దినోత్సవం

బద్వేలు అర్బన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త

బద్వేల్ పట్టణంలోని నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం హిందూ-ముస్లిం ఐక్యత దినోత్సవాన్ని ప్రజా సంఘాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా స్వతంత్ర సమరయోధులు రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాక్ కుల్లాఖాన్‌ల 98వ వర్ధంతిని పురస్కరించుకుని వారికి నివాళులు అర్పించారు. ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు పి. చాంద్ బాషా, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో బిస్మిల్-అష్ఫాక్‌ల మిత్రత్వం హిందూ-ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ మహనీయుల చరిత్రను విద్యార్థుల పాఠ్యాంశాల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, కెవిపిఎస్, దళిత సంఘాలు, ముస్లిం సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సబ్‌కలెక్టరేట్ వద్ద వ్యవసాయ కూలీలు నిరసనలు

మదనపల్లె, డిసెంబర్ 19 ప్రభాతవార్త :



నిరసన తెలుపుతున్న దృశ్యం

మహాత్మగాంధీ ఉపాధి హామీ చట్టం సవరణకు వ్యతిరేకంగా శుక్రవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఆవరణంలోని గాంధీ విగ్రహం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ మహాత్మగాంధీ ఉపాధిహామీ చట్టాన్ని తిరిగి పునరుద్దరించేవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. విబి-జిఆర్‌ఎంజి బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. చట్టబద్ద హక్కుగా ఉన్న మహాత్మగాంధీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. వికసత్ భారత్ గ్యారింటి ఫర్ రోజ్‌ఘర్ అండ్ అజ్వీక్‌మిషన్ పేరుతో ఉ పాధి హామీ పథకానికి రాంరాం పలకనున్నదన్నారు. ఈ పథకం పేరు మార్చడం మహాత్మగాంధీని అవమానించడమన్నారు. కొత్త పథకం ప్రకారం ఖర్చును వివిధ రాష్ట్రాలు భరించాల్సి ఉంటుందని అనంతరం కేంద్రం తిరిగి ఆ సొమ్మును రాష్ట్రాలకు చెల్లిస్తామని చెబుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సిఐటియు హరిశర్మ, నాయకులు శ్రీరాములు, క్రిష్ణమూర్తి, మోహన్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వాడల్లో అభివృద్దే లక్ష్యం

### ఏపిఐఐసి డైరెక్టర్ మైఫోర్స్ మహేష్

మదనపల్లె, డిసెంబర్ 19 ప్రభాతవార్త :



సమావేశంలో పాల్గొన్న దృశ్యం

పారిశ్రామిక వాడల్లో అభివృద్దే లక్ష్యంగా పనిచేయనున్నట్లు ఏపిఐఐసి డైరెక్టర్ మైఫోర్స్ మహేష్ తెలిపారు. శుక్రవారం ఏపిఐఐసి క్యాంపు కార్యాలయంలో జిల్లాల రీజనల్ మేనేజర్ శ్రీనివాసమూర్తి, డిఈ కమలాకర్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మదనపల్లె పారిశ్రామిక వాడల్లో ఉన్న సమస్యలను గుర్తించి అక్కడ మౌళిక వసతుల కల్పనకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరడం జరిగిందన్నారు. ముఖ్యంగా మదనపల్లె, తంబళ్ళపల్లె నియోజకవర్గాల్లో కొత్తగా ఏర్పాటు చేయాల్సినటువంటి ఎంఎస్‌ఎంఈ పార్కులు, పీలేర నియోజకవర్గంలో ఏర్పాటు చేయాల్సిన మౌళిక వసతులు, మొలకలదిన్నె ఆటోనగర్, వలసపల్లె ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో జరుగుతున్న రోడ్లు, డ్రైనేజీ పనులపై చర్చించారు. ఈనెల 29న జరగనున్న ఏపిఐఐసి బోర్డు సమావేశంలో అభివృద్దిపై చర్చించనున్నట్లు తెలిపారు. మదనపల్లెను ఇండస్ట్రీయల్ హబ్‌గా తీర్చిదిద్దాలని తెలిపారు.

## సర్వేలపై సమీక్షా సమావేశం

చిన్నమండెం డిశంబర్ 19 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11.30 గంటలకు చిన్నమండేం మండల ప్రత్యేక అధికారి నాగేశ్వర్ రావు పీడీ (డిఆర్డీఏ ) అధ్యక్షతన మండలంలోని అన్ని సచివాలయాల సిబ్బందికి అన్ని సర్వేల మీద మరియు మండల అభివృద్ధి మీద సమీక్ష సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆది నారాయణ, ఎంపీడీవో, శ్రీధర్ కుమార్ రెడ్డి డిప్యూటీ ఎంపీడీవో (పిఆర్‌ఆర్డీ), మాధవన్, డిప్యూటీ ఎంపీడీవో(జిఎస్విఎస్) మరియు అన్ని సచివాలయాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## 27న గంగమ్మ జాతర వేలంపాట

లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఫిబ్రవరి నెలలో జరగబోవు అనంతపురం గంగమ్మ జాతర కు సంబంధించి తలనిలాలు టోల్గేట్ కొబ్బరికాయలు ఇక్కడయాల కోసం ఈనెల 27 తేదీన వేలంపాటి నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసులు తెలిపారు వేలంపాటలో పాల్గొనేవారు ముందుగా 50 వేల రూపాయలు డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొనాలన్నారు పాట దక్కించుకున్న వారు వెంటనే డబ్బులు చెల్లించాలి పాట దగ్గర వారికి తిరిగి 50000 ఇస్తామని ఆయన తెలియజేశారు వీటితోపాటు విడుదలందు ఐస్ క్రీమ్ పూలదండలు షామియాన సప్లై టెంకాయలు పూజా సామాగ్రి విడుదినాలకు తలనీలాలు కూడా వేలంపాట వేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## 21న పోలియో విజయవంతం చేద్దాం

రాయచోటి టౌన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త

21వ తేదీ ఆదివారం అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించి పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేద్దామని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి లక్ష్మీనరసయ్య, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి ఉషశ్రీ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని డి.ఎమ్.హెచ్.ఓ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఆదివారం జరగబోవు పల్స్‌పోలియోకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమమునకు సంబందించిన శాఖల అధికారులు, సిబ్బంది, తల్లి తండ్రులు, ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, స్వచ్చంద సేవా సంస్థలు సహకరించి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పక పోలియో చుక్కలను వంద శాతం వేయించి పోలియో వ్యాధి లేని భారత దేశం ఏర్పాటులో భాగస్వామ్యం కావాలన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

తొండూరు డిసెంబర్ 19 ప్రభాతవార్త:

ఆదివారం జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమం గురించి మండల టాస్క్ ఫోర్స్ సమావేశం తహసిల్దార్, డాక్టర్ సుభాషిణి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ 21.వ తేది ఆదివారం మండలంలో అప్పుడే పుట్టిన బిడ్డల నుండి 5 సంవత్సరం లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయుటకు ఆరోగ్య సిబ్బంది. అంగవాడి కార్యకర్తలు, వాలంటీర్లు, మొబైల్ బృందాలను ఏర్పాటు చేశారన్నారు. తహసిల్దార్ రామచంద్రుడు మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్నటు వంటి 5 సంవత్సరం లోపు పిల్లలంధరకి పోలియో చుక్కలు వేయించాలని తల్లితండ్రులను కోరారు. అలాగే గ్రామ స్థాయిలో పని చేయుచున్న రెవెన్యూ సిబ్బంది మరియు అన్ని శాఖలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పోలియో రహిత భారతదేశం మన లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ సుభాషిణి, కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రమణ్యం, హెల్త్ అసిస్టెంట్లు సతీష్, నాగేశ్వరీ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పేరు మార్పు చేయడం అవివేక చర్య

తొండూరు డిసెంబర్ 19 ప్రభాతవార్త :

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణ బిజెపి అవివేక చర్య అని కమ్యూనిస్టుల పోరాటాల పదవీ త్యాగాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టం పేరును మార్చడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నించడం సరైంది కాదని ఉపాధి హామీ పేరుని యధావిధిగా కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. చంద్రశేఖర్ సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి బి. వెంకట రాములు డిమాండ్ చేశారు శుక్రవారం స్థానిక తొండూరులో విలేకరులతో వారు మాట్లాడుతూ దేశ ప్రజల హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసే కుట్రలను ఖండించాలని నాడు వామపక్షాల ఒత్తిడి ఫలితంగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని, ఇప్పుడు దీని మోలిక స్వభావాన్ని ఎన్డీయే సర్కారు మారుస్తున్నదని పేర్కొన్నారు. ఈ నెల 22వ తేదీన వామపక్షపార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధపడుతున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అభ్యుదయ వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు వాసుదేవా చారి విద్యార్థి నాయకుడు గజపతి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ కాలుష్యం దేశానికి ముప్పు

సుండుపల్లె, డిసెంబర్ 19,ప్రభాతవార్త:

భారత దేశ రాజధాని ఢిల్లీ కాలుష్యం దేశానికి ముప్పుగా పరిణమించిన పరిస్థితుల్లో దేశ రెండవ రాజధానిగా హైదరాబాద్‌ను వెంటనే ఏర్పాటు చేసి, ప్రజారోగ్యం,పర్యావరణ భద్రత కోసం చారిత్రక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి గురువారం భారత ప్రభుత్వానికి పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. భారతదేశ రాజధాని ఢిల్లీ నగరం నేడు తీవ్రమైన వాయు కాలుష్యం,వాతావరణ మార్పులు, ఆరోగ్య సమస్యలతో అల్లాడిపోతోందని ఇది కేవలం ఢిల్లీ సమస్య కాకుండా దేశవ్యాప్తంగా ఒక జాతీయ సమస్యగా మారిందన్నారు. హైదరాబాద్‌కు నగరానికి ఈ అనుకూలమైన వాతావరణ పరిస్థితులైన అంతర్జాతీయ స్థాయి మోలిక వసతులు కలిగియుండడం, ఐటీ, వైద్య, విద్యా రంగాలలో బలియంగా ఉండడం,దేశవ్యాప్తంగా రవాణా, విమాన, రైలు సౌకర్యాలు కూడా విస్తృత స్థాయిలో వినియోగించుకునే అవకాశం, భౌగోళికంగా సురక్షితమైన స్థానం కావడం, ఇప్పటికే అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్‌ను తమ కేంద్రంగా ఎంచుకున్నాయని ఆయన తెలిపారు. ఈ డిమాండ్‌కు దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలు, మేధావులు, పర్యావరణ వేత్తలు, ప్రజాప్రతినిధులు మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మనమంతా దేశ హితం, ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణే మన లక్ష్యంగా ఐక్యంగా పోరాడుదామని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆరవ రోజుకు చేరిన రాజంపేట సాధన సమితి

రైల్వేకోడూరు డిసెంబర్ 19(ప్రభాతవార్త )



రైల్వే కోడూరు పట్టణంలోని ఈ జెఏసి నిరసన ఆరవ రోజుకు చేరింది ఈ కార్యక్రమానికి ముత్యాల పెంచలయ్య ఎంవి కుమార్ శిరిడి సాయి కళాశాల అధినేత చంగల్ రాజు సాయి బాలాజీ అధినేత శ్రీనివాసరాజు బాబులు ధరణి స్కూల్ మరియు విక్టరీ స్కూల్ విద్యార్థులు భారీ ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా ర్నాజపేట ముద్దు రాయచోటి వద్దు అని పట్టణంలో ర్యాలీలు నినాదాలను హోరెత్తించారు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ రాయచోటి పట్ల ఆసక్తిని చూపించడం లేదని కేవలం అన్ని రంగాలలో రాజంపేట అందుబాటులో ఉందని ప్రభుత్వం కోడూరు ప్రజల మనోభావాలను ఆలకించాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నవీన్ హేమరాజ్ బిజెపి నాయకులు వాకచర్ల సుబ్బారావు తో పాటు పలు రకాల పార్టీలకు చెందిన నాయకులు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధిపై ద్యాస..

సుండుపల్లె, డిసెంబర్ 19,ప్రభాతవార్త :



మండల పరిధిలో ని పెద్దనేని కాలవ గ్రామపంచాయతీ చెరుకు వాండ్లపల్లి సమీపాన ఉన్న అయ్యవారి చెరువుకు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అధిక వరద రావడంతో అయ్యవారి చెరువు కట్ట తెగి వచ్చిన నీరంతా పోయి రైతులు పంట పొలాలకు నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో ఆ ప్రాంతాన్ని మండల టిడిపి అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు పరిశీలించి వెంటనే ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఎస్టిమేషన్ వేసి త్వరగా తెగిపోయిన కట్ట ప్రాంతాన్ని మరమ్మత్తులు చేసి అయ్యవారి చెరువు కింద ఉన్న రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని మండల అధ్యక్షులు అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అసిస్టెంట్ ఎజ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర నాయక్, టి డి పి నాయకుడు సిద్దయ్య పాల్గొన్నారు.

## అధ్యక్ష, కార్యదర్శులుగా మల్లికార్జున, అబ్దుల్ రకీబ్

లక్కిరెడ్డిపల్లి, డిసెంబరు 19 ప్రభాతవార్త



మండల యూటీఎఫ్ అధ్యక్షుడుగా చవ్వాకుల మల్లికార్జున కార్యదర్శిగా రకీబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎన్నికల పరిశీలకుడు శివారెడ్డి పర్యవేక్షణలో లక్కిరెడ్డిపల్లె మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మండల గౌరవాధ్యక్షుడుగా శ్రీనివాసులు, సహాధ్యక్షుడుగా వి గౌసియా, కోశాధికారిగా మన్సూర్ అలీ కౌన్సిలర్గా నాసిర్ ఖాన్ ఎన్నికయ్యారు. యూటీఎఫ్ అన్నమయ్య అధ్యక్షుడు బీ. హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్. జాబీర్ అభినందనలు తెలియజేశారు. ఎన్నికైన అధ్యక్షులు మరియు కార్యదర్శులు మాట్లాడుతూ ఇన్ సర్వీస్ టీచర్లకు స్టేట్ నుంచి మినహాయించాలని మరియు 12వ పిఆర్సి కమిటీ వేసి అయ్యారు ప్రకటించాలని కోరారు నూతన కార్యవర్గం మరింత ఉత్సాహంతో ఉపాధ్యాయుల సమస్యల పై పోరాటం చేసి వాటిని పరిష్క రించాలని కోరారు.

## మహిళల రక్షణ కోసం శక్తి టీం ఏర్పాటు

లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త



మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం శక్తి టీమ్‌లను ఏర్పాటు చేసిందని ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు. జిల్లా ఎస్పీ ధీరజ్ ఆదేశాలు మేరకు శుక్రవారం చౌటుపల్లి పంచాయతీలోని రవీంద్రనగర్‌లో మహిళలు రక్షణ శక్తి శక్తి క్రైమ్ టీం మహిళారక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను అల్లరి మూకలు ఇబ్బందులు పెట్టిన ఆడపిల్లలను కిడ్నాప్ చేసిన వారిని ఎలా రక్షించుకోవాలో అన్న విషయాలు క్రైమ్ టీ ద్వారా తెలియజేశారు. శక్తి టీమ్‌లో ఎస్ఐ, ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు, ముగ్గురు కానిస్టేబుళ్లు ఉంటారన్నారు. మహిళపై అఘాయిత్యాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సురేఖ, సాగర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, ఫైరోజ్ ఖాన్ పోలీసు అధికారులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## వివాదాస్పద నిర్మాణ స్థలం పరిశీలన

గాలివీడు, డిసెంబర్ 19(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని గంగమ్మ ఆలయం సమీపంలో మసీదు నిర్మాణం చేపట్టడంపై తలెత్తిన వివాదానికి సంబంధించి శుక్రవారం తహసీల్దార్ భాగ్యలత నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. దేవాలయం వద్ద మసీదు నిర్మాణాన్ని వెంటనే ఆపివేయాలంటూ బీజేపీ నాయకులు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ రామకృష్ణతో కలిసి అధికారులు స్థల పరిశీలన నిర్వహించారు. స్థలాన్ని సర్వే చేసి పూర్తి స్థాయి నివేదిక వచ్చే వరకు ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టవద్దని తహసీల్దార్ సూచించారు. ఈ పరిశీలనలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపికి పూర్వ వైభవం తీసుకువస్తా

తంబళ్లపల్లె డిసెంబర్ 19 ప్రభాతవార్త :

నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన టిడిపి నాయకులు, కార్యకర్తల సహకారంతో పూర్వ వైభవం తీసుకువస్తానని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు హామీ ఇచ్చారు. శుక్రవారం తంబళ్లపల్లె మండల నాయకులు ఆయన్ను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తంబళ్లపల్లె లో తెలుగుదేశం పార్టీ దుస్థితిపై ఆయనకు కూలంకషంగా వివరించారు. ఆయన వెంట టిడిపి నాయకులు యువగళం మునిగే బాలాజీ నాయుడు, బీసీ నాయకుడు పురుషోత్తం, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, వీరాంజనేయులు, బాలకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ శంకర, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ఎంపిపిగా వెంకటరమణారెడ్డి

రామసముద్రం డిసెంబర్ 19 ప్రభాతవార్త

రామసముద్రం మండల ఇంచార్జి ఎంపిపిగా వెంకటరమణరెడ్డిని నియమిస్తూ అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. మండల ఎంపీపీ మేరీ కుసుమ కుమారి అక్టోబర్ 18న అకాల మరణం చెందడంతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ, మండల అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా వైస్ ఎంపీపీ వెంకటరమణ రెడ్డిని .ఈ ఉత్తర్వులు ఎంపీడీఓకు అందిన నేపథ్యంలో వైసీపీ కార్యకర్తలు, స్థానిక నేతలు వెంకటరమణ రెడ్డికి అభినందనలు తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శులతో సమావేశం

రామసముద్రం డిసెంబర్ 19 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ ఆధ్వర్యంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలమేరకు పంచాయతీ అధికారులు సచివాలయం ఉద్యోగులు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించి యాప్ నందు నమోదు చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి చేయాలన్నారు. సమస్యలు ఏవైనా ఉంటే మాదృష్టి కి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ 1గపూర్, 2అన్నపూర్ణ, ఇంజనీర్ ఫరూక్,వి. ఆర్ ఓ రమేష్,పంచాయతీ కార్యదర్శి మునిస్వామినాయక్, డిజిటల్ అసిస్టెంట్ అరుణ, సర్వేయర్ శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత వనరుల ఆదాయంపై సమీక్ష

గోపవరం. డిసెంబర్. 19 ప్రభాతవార్త.

మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సొంత వనరుల ద్వారా ఆదాయం పొందడంపై 20 వ సమీఖ నిర్వహించడం జరుగుతుందని, మండల అభివృద్ధి అధికారి సురేష్‌బాబు తెలిపారు. ఈ సమావేశమునకు గ్రామ పంచాయతీ కార్యదర్శులతో పాటు, సచివాలయ సిబ్బంది కూడా హాజరు కావలసినదిగా కోరుతు. ముఖ్యంగా ఈ నెల 19 వ తేదీన శుక్రవారం రోజు ఈ అంశంపై ప్రత్యేకంగా మండలంలోని ముగ్గురు కార్యదర్శులకు శిక్షణ ఇచ్చి పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే ఈ నెల మూడవ శనివారం ప్రభుత్వం చేపట్టే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఉదయం 10 గంటలకు కాకుండా 8.00 గంటల నుండి 9.00 గంటల లోపు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమ సమయంలో మార్పులను అందరూ గమనించాలని ఆయన కోరారు అలాగే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి గౌరవ ప్రజా ప్రతినిధులు మరియు మండల అధికారులు, తప్పకుండా హాజరు కావాలసినదిగా కోరారు.

## ఉచిత గుండె పరీక్ష శిబిరం

రామసముద్రం డిసెంబర్ 19 ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి అభయ ఆధ్వర్యంలో శ్యామంతుల రామచంద్ర (మేస్త్రీ) జ్ఞాపకార్థంగా మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి జనార్ధన స్వామి గుడి ప్రాంగణంలో ఉచిత గుండె పరీక్ష వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరంలో ఒపి లు 110 మందికి డాక్టర్‌లు కిరణ్ కుమార్, నరేష్ గుండెకు సంబంధించిన జబ్బులు 2D ఏకో గుండె స్కానింగ్, షుగర్, బీపీ పరీక్షలు, గుండె వైద్యుల కన్సల్టేషన్ పరీక్షలు నిర్వహించి పలు సలహాలు ఇవ్వడం జరిగింది . ఆర్.ఎల్. జాలప్ప నారాయణ హార్ట్ సెంటర్ వైద్యులు పరీక్షలు నిర్వహించారు.ఆర్ ఎల్ జాలాప్ప నారాయణ హార్ట్ సెంటర్ కోలార్ డాక్టర్ నరేష్ పి ఆ ర్ ఓ మాట్లాడుతూ మా ఆసుపత్రి నందు గుండె కు సంబందించిన వ్యాధులకు 24 గంటలు అందుబాటులో ఉంటామని జాలాప్ప ఆసుపత్రి లో గుండె పరీక్షలు నిర్వహించి అవసమైన వారికి యన్ టి ఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ ఉచిత గుండె పరీక్ష శిబిరంలో పాల్గొన్నా డాక్టర్ కిరణ్ కుమార్ నరేష్ పిఆర్ఓ డాక్టర్ రూపేష్ కుమార్, మనోజ్ కా వ్య, సిబ్బంది,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## మేధా డిఫెన్స్ అకాడమీ లో జాబ్ మేలా

మైదుకూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారిచే నిర్వహించబడే "జాబ్ మేలా" కార్యక్రమం స్థానిక మేధా డిఫెన్స్ అకాడమీలో మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈనెల 20 వ తేదీన నిర్వహించడం జరుగుతోంది. ఈ జాబ్ మేలాలో దాదాపు 15 కంపెనీలు ఉద్యోగావకాశాలు కల్పించడానికి ముందుకు వస్తున్నట్లుగా తెలిపారు. మైదుకూరు నియోజకవర్గంలోని అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ఈ జాబ్ మేలా ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. అభ్యర్థులు http://naipunyam.ap.gov.in లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ (లేదా) స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా చేసుకోవచ్చు మేధా విద్యా సంస్థల చైర్మన్ చెన్నంశెట్టి నరసింహులు తెలియజేశారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

సిద్ధవటం డిసెంబర్19 ప్రభాతవార్త



పి కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి రంగలక్ష్మి ఆధ్వర్యంలో పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రమైన సిద్ధవటంలో శుక్రవారం పోలియో చుక్కలపై విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ మోలాలి మాట్లాడుతూ 21 న పల్స్ పోలియో సందర్భంగా అప్పుడే పుట్టిన బిడ్డనుండి 5 సం, లోపు ఉన్న ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలని మండల పరిధిలో 18 గ్రామాలలో అంగన్వాడి,, ప్రభుత్వ పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమం ఉంటుందని నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించి అంగవైకల్యం రాకుండా పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్యాకేజీ వర్తింపజేయాలి

పెనగలూరు డిసెంబర్ 19 ప్రభాతవార్త



సోమశిల ప్రాజెక్టు వెనుక జలాల ముంపు కారణంగా ప్రభుత్వం కొంత మేర నష్టపరిహారం ఇచ్చి ఖాళీ చేయించిన మరల బైలు గ్రామానికి అంతకంటే ముందుగా ఖాళీ చేయించిన పేర్లకుంట గ్రామానికి ప్రభుత్వం ఇచ్చిన నష్టపరిహారం ఆర్‌ఆర్ ప్యాకేజీని మరల బయలు గ్రామానికి కూడా వర్తింపచేయాలని ఆ గ్రామాన్ని ఖాళీ చేసి వెళ్లిపోయిన మరల బైలు గ్రామ ప్రజలు గురువారం తాసిల్దారు అమరేశ్వరికి తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ వినతిపత్రం ఇచ్చారు.

## హిందూ సమ్మేళనం విజయవంతం చేద్దాం

మైదుకూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త:



పట్టణ బ్లూ బెల్స్ హై స్కూల్ ఆవరణలో ఆదివారం జరిగే హిందూ సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి సభ్యులు మాట్లాడుతూ మన హిందువులం విడిపోతే పడిపోతాం కలిసి ఉంటే నిలబడతాం అనే నినాదాలతో హిందూ బంధువులంతా ఏకమై ప్రభంజనంలా కదిలి ఊరువాడ రావాలని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఈ నెల 21 ఆదివారం జరిగే హిందూ సమ్మేళనం కార్యక్రమంలో సాయంత్రం మూడు గంటల నుండి 6 గంటల వరకు జరిగే సమ్మేళనంలో సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల యొక్క అభినయ ప్రదర్శనలతో మరియు పూజ్య స్వామీజీలతో ఉపన్యాసాలతో ఉంటుంది కాబట్టి ప్రతి హిందూ బంధువులు కులాల వర్గాల పార్టీలకతీతంగా వచ్చి జయప్రదం చేయాలని హిందూ సమ్మేళన సమితి సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాచనూరు సుబ్బరాయుడు, పెద్దయ్య, చెన్నకేశవులు, మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మిజనార్ధనస్వామి వారికి ప్రత్యేక పూజలు

రామసముద్రం డిసెంబర్ 19 ప్రభాతవార్త



మండల కేంద్రంలో కొలువైన శ్రీ లక్ష్మి జనార్ధన స్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాసం సందర్భంగా నాలుగవ రోజు స్వామివారిని ఆలయ అర్చకులు కులశేఖర్ బటర్ వేకువ జామున స్వామివారిని సుప్రభాతం తో మేలుకొలిపి స్వామి వారిని పన్నీరు, తులసి దళంతో అభిషేకాలు నిర్వహించి, పలు రకాల పుష్పాలతో స్వామిని అలంకరణ చేసి సహస్రనామాలు నిర్వహించి విశేషపూజలు చేపట్టారు. అనంతరం భక్తులకు దర్శన బాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. అలాగే బజారు వీధిలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు కులశేఖర్ బటర్ భక్తులకు దర్శన బాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## విద్యుత్ పొదుపు - భవిష్యత్తు తరాలకు మదుపు

కురబలకోట డిసెంబర్ 19 ప్రభాత వార్త



విద్యుత్ పొదుపు వల్ల డబ్బు ఆదా కావడమే కాకుండా భవిష్యత్తు తరాలకు మధుపని కురబలకోట మండల ట్రాన్స్కో ఏ ఈ శంకర్ రెడ్డి తెలిపారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు గృహ అవసరాలకు ఎల్ఈడి బల్బులు వాడటం వల్ల తక్కువ విద్యుత్ వినియోగించవచ్చునని తెలిపారు. 60 వాట్ల ఫిల్మెట్ బల్బు ఇచ్చే వెలుతురు ను 9వాట్ల ఎల్ఈడి బల్బు వెలుగునిస్తుందని తెలిపారు. సోలార్ వాటర్ హీట్ వాటర్ హీటర్లు వాడితే విద్యుత్తు వినియోగం తక్కువ అవుతుంది అన్నారు. దీంతో డబ్బు ఆదా , విద్యుత్ విద్యుత్ ఆదా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి అన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద ఇండ్లపై సోలార్ పలకలు ఏర్పాటు చేసుకుంటే పెట్టుబడి మొదట ఎక్కువైన మూడు సంవత్సరాలలో తిరిగి వస్తుందని తెలిపారు. 20 సంవత్సరాల వత్సరాల లో మిగతా 17 సంవత్సరాలు ఏ ఖర్చు లేకుండా విద్యుత్తు ఎలాంటి చార్జీలు చెల్లించుకోకుండా వాడుకునే ప్రయోజనం ఉందన్నారు. విద్యుత్ పొదుపునకు ఇది ఉత్తమమైన మార్గమని ఆయన సూచించారు. సోలార్ వాడకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

## బెదిరింపు ధోరణిలో మాట్లాడటం తగదు

ప్రొద్దుటూరు డిసెంబర్ 19 ప్రభాతవార్త



రాష్ట్రంలో పిపీపీ విదానం ద్వారా మెడికల్ కళాశాలలను నిర్వహించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయంతో ముందుకు వచ్చిన పెట్టుబడిదారులను వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి బెదిరింపు ధోరణిలో మాట్లాడడం రాజద్రోహం అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి విమర్శించారు. శుక్రవారం తన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం కోల్పోయినా కూడా జగన్ విధ్వంసం చేయడం మానుకోలేదని, ఆయన పాలనలో నూతన పెట్టుబడిదారులను రప్పించకపోగా, అమర్ రాజా వంటి వున్న పారిశ్రామిక వేత్తలను ఇబ్బందులకు గురిచేసి, వారిని ప్రక్క రాష్ట్రాలకు వెళ్లేలా చేసి పరిశ్రమల నుంచి రాష్ట్రానికి వచ్చే ఆదాయానికి గండి కొట్టారని విమర్శించారు. ప్రస్తుతం తిరిగి అదే పంథాలో పిపిపి ద్వారా ఎవరైనా మెడికల్ కాలేజ్ లను ఎవరైనా తీసుకుంటే వారిని వైసిపి పాలనలో అరెస్టు చేస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు. ఇది రాష్ట్ర ద్రోహం చర్య అన్నారు. ఈ వ్యాఖ్యలు కేవలం పిపిపి పెట్టుబడిదారులను మాత్రమే కాక ప్రస్తుతం దేశ, విదేశాల నుండి కూటమి ప్రభుత్వం తెప్పిస్తున్న గుగూల్, కాగ్నిజెంట్ వంటి కంపెనీల వారిని కూడా భయాందోళనలకు గురి చేసేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జగన్ ఆయన హయాంలో ఒక్క మెడికల్ కాలేజీ కూడా నిర్మాణం చేయక పోగా, ఆయన చెప్పిన విధంగా నిర్మాణం జరగాలంటే దాదాపు 20 సంవత్సరాల కాలం పట్టడంతో పాటూ నిర్మాణ వ్యయం పెరుగుతుందని వివరించారు. పిపిపి విధానం ప్రస్తుతం అన్ని రంగాలలో వున్నాయని తెలిపారు. ప్రజలు ఎవరూ వైసీపీ ని నమ్మే స్థితిలో లేరని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టప్పా మహబూబ్ బాష, కూనపూరి రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 17 క్వింటాళ్ల పశువుల ధానా పంపిణీకి సిద్ధం

పీలేరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

మండలంలోని తలపుల గ్రామ పంచాయతీ లో పాడి రైతులకు రాయితీ పై 17 క్వింటాళ్ల పశువుల ధానా పంపిణీ చేయడానికి అందుబాటులో ఉన్నట్లు పశు సంవర్ధక శాఖ అధికారి కె. రామచంద్రారెడ్డి తెలిపారు. గ్రామంలో పాడి రైతులకు పంపిణీ చేయడానికి 354 బస్తాలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ఒక్కో బస్తా రూ. 1110 కాగా 50 శాతం రాయితీతో రైతులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. తమ వద్ద నమోదైన రైతులకు మాత్రమే పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.

## సుగవాసి ప్రసాద్ బాబుకి అభినందనల వెల్లువ



**రాయచోటి టౌన్ డిసెంబర్19 ప్రభాత వార్త**

రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీ సుగవాసి పాలకొండరాయుడు తనయుడు రాజంపేట పార్లమెంటరీ (అన్నమయ్య, మదనపల్లి జిల్లాల)తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు కి అభినందనలు తెలియజేసేందుకు రెండు జిల్లాల నలువైపుల నుంచి టిడిపి కార్యకర్తలు బారీగా తరలివచ్చారు., సుగవాసి అభిమానులు.రాజంపేట పార్లమెంట్ అన్ని నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు అభిమానులు కార్యాలయానికి చేరుకుని ప్రసాద్ బాబుకి పుష్పగుచ్చాలతో, దుశాల్వలతో సత్కరించి, మిఠాయిలు పంచుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు

## విద్యార్థులకు ఫోక్సో చట్టం పై అవగాహన



**రైల్వేకోడూరు డిసెంబర్ 19(ప్రభాతవార్త )**

రైల్వే కోడూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో రాజంపేట సబ్ డివిజన్ శక్తి టీం విద్యార్థులకు ఫోకస్ చట్టము లైంగిక వేధింపులు గుడ్డు టచ్ అండ్ బ్యాడ్ టచ్ పై చైల్డ్ మ్యారేజెస్ వాటిపై ప్రత్యేక అవగాహనపై రైల్వే కోడూరు పట్టణ సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య దశదించే విద్యార్థులు ఆసాంఘిక మరియు చెడు అలవాట్లపై అవగాహన అందాలని వారు తెలియజేశారు ఇదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో మహిళల్లో కు 112 చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని శక్తి యాప్ ద్వారా రక్షణ పొందాలని ఆయన సూచించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ యాప్ ను ఏర్పాటు చేసిందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కోడూరు ఎస్సై లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు శుక్రవారం డ్రైడేగా పాటించాలి



**లక్కిరెడ్డిపల్లె డిసెంబర్ 19 ప్రభాత వార్త**

ప్రతి ఒక్కరు శుక్రవారం డ్రైడేగ పాటించి చుట్టుపరిచారులు పరిశుభ్రం చేసుకోవాలని జిల్లా మలేరియా అధికారి రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం కోరంపేట దప్పేపల్లి గొల్లపల్లి గ్రామాలలో పర్యటించి లార్వాపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లార్వా అనే దోమ వల్ల డెంగు మలేరియా చికెన్ గున్యా వంటి జ్వరాలు అవకాశాలు ఉన్నాయని దోమల నివారణ పై ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలన్నారు ముఖ్యంగా మరుగుదొడ్ లోని నీటి తొట్లను శుభ్రం చేయాలని అలాగే ఇంటి ముందు వెనక టైర్లలో నిలువ ఉండే నీటిని టెంకాయ చిప్పల్లో ఉండే నీటిని తొలగించాలన్నారు. అందులోనే లార్వా చేరుకొని దోమ రూపంలో బయటకు వస్తుందన్నారు శీతాకాలంలో మురికి నీరు ఉండకూడదని దీనివల్ల ఎక్కువ దోమల బెడద ఉంటుందన్నారు గ్రామాలలో వైద్య సిబ్బంది పర్యటించి ఆ గ్రామపంచాయతీ కలుసుకొని బ్లీచింగ్ పౌడర్ చెత్తాచెదారిని లేకుండా చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ జయరామయ్య సిహెచ్ గో రవీంద్ర జిల్లా ఆఫీస్ ల్యాబ్ టెక్నీషియన్ శివ ఏఎన్ఎంలు ప్రదర్శిని ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు, ఇన్సూరెన్స్‌పై అవగాహన



**గాలివీడు, డిసెంబర్ 19(ప్రభాతవార్త):**

మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పొదుపు, ఇన్సూరెన్స్, బ్యాంకు ఖాతాల ప్రాముఖ్యతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం డీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో కళాజాత బృందం ద్వారా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో విషయాలను వివరించారు. కళాజాత వారు ఎం.రామాంజనేయులు నేతృత్వంలోని కళాబృందం మాటలు, పాటలు, మ్యాజిక్ ప్రదర్శనల ద్వారా పొదుపు అలవాటు, ఇన్సూరెన్స్ అవసరం, బ్యాంకు ఖాతా వినియోగం వంటి అంశాలను ఆసక్తికరంగా వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆర్థిక అవగాహన పెంపొందించడంలో దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## పెరుగుతున్న టమోటా ధరలు

### మదనపల్లెలో కిలో టమోటా రూ.50

**మదనపల్లె, డిసెంబర్ 19 ప్రభాతవార్త :**

టమోటా ధరలు గత వారం రోజులుగా పెరుగుతుండడంతో రైతుల్లో ఆనందోత్సవాలు నెలకొంటున్నాయి. శుక్రవారం మదనపల్లె మార్కెట్‌యార్డులో పది కేజీల టమోటా బాక్స్ మొదటి రకం రూ.500లు ధర పలికింది. కిలో రూ.50ల చొప్పున టమోటాలు ధరలు పలికాయి. రెండవ రకం పదికేజీలు రూ.380నుంచి 470ల వరకు ధరలు పలికాయి. దిగుబడి తక్కువుగా ఉండడం, బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ ఉండడం వల్లే ధరలు పెరిగాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. సాధారణంగా మార్కెట్‌యార్డుకు 500 నుంచరి 600మెట్రిక్ టన్నులు టమోటాలు వచ్చాయి. అలాంటిది శుక్రవారం మార్కెట్‌కు కేవలం 102 మెట్రిక్ టన్నులు మాత్రమే టమోటాలు రావడం జరిగింది. టమోటా సాగును మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో రైతులు ఏడాది పొడవునా సాగు చేస్తారు. టమోటా పంట జీవనాధారపంటగా సాగు చేయడం జరుగుతోంది. టమోటా వ్యాపార లావాదేవీలకు మదనపల్లె మార్కెట్‌యార్డు రాష్ట్రంలోనే పేరుపొందింది. ఇక్కడ నుంచి టమోటాను తమిళనాడు, కేరళ, ఒడిస్సా, మహరాష్ట్ర, తెలంగాణ, కర్నాటకా రాష్ట్రాలతో పాటు మహానగరాలకు ఎగుమతి అవుతాయి. వేలాది మంది కూలీలు టమోటా మండీల్లో జరుగుతున్న వ్యాపార లావాదేవీలతో జీవనోపాధి పొందుతున్నారు.



## జేఎన్‌టియు సౌత్‌జట్టుకు ఆదిత్య విద్యార్థి ఎంపిక

**మదనపల్లె, డిసెంబర్ 19 ప్రభాతవార్త :**



జేఎన్‌టియు ఏ సౌత్‌జోన్ షటిల్‌బ్యాట్‌మెంటన్ జట్టుకు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి తెలిపారు. ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల లో సిఎస్ఈ బిటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ప్రశాంత్ రెండు రోజుల క్రితం కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో బ్యాట్‌మెంటన్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ప్రశాంత్ జేఎన్‌టియు ఏ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటి షటిల్‌బ్యాట్‌మెంటన్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థిని కళాశాల డైరెక్టర్ అభినందిస్తూ భవిష్యత్తులో క్రీడల్లో రాణించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలన్నారు. కళాశాల ఛైర్మెన్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి, ప్రెసిడెంట్ నాగమల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాముడు, ఫిజికల్ డైరెక్టర్లు సురేంద్రబాబు, జబీబుల్లా, విభాగాధిపతులు విద్యార్థిని అభినందించారు.

## శామ్మిత్వ సర్వే ఆకస్మిక తనిఖీ



**నందలూరు డిసెంబర్ 19 ప్రభాతవార్త:**

మండలంలోని నాగిరెడ్డిపల్లె గ్రామంలో నిర్వహిస్తున్న శామ్మిత్వ సర్వేను రాజంపేట సబ్ కలెక్టర్ భావన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ కంఠంలోని ఇళ్లు, స్థలాల సర్వే పూర్తి పారదర్శకతతో, ఖచ్చితత్తం తో నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా ప్రతి ఇంటి హద్దులు స్పష్టంగా నమోదు చేయాలని, లబ్ధిదారులకు భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కేఆర్‌ఎం ప్రసాద్, తహసీల్దార్ అమరేశ్వరి, డిప్యూటీ ఎంపీడీవో మాల్యాద్రి, ఆర్ఐ సుశీల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తేజ, నాగలక్ష్మి, మనోజ్, పంచాయతీ సెక్రటరీ సుబ్బయ్య పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి సంబంధిత అధికారులతో చర్చించి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరేలా చూడటం ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం తమ ప్రధాన బాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ ప్రొద్దుటూరు పట్టణాధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

## సీనియర్ బాల బాలికల నెట్ బాల్ జట్ల ఎంపిక

**కురబలకోట. డిసెంబర్ 19 ప్రభాతవార్త**



కురబలకోట మండలం అంగళ్ళుకు సమీపంలోనే విశ్వం సీబీఎస్సీ హైస్కూల్లో సీనియర్ బాలబాలికల నెట్ బాల్ జట్లఎంపికలు నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఎంపికలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అన్నమయ్య జిల్లా పి ఈ టి, పిడి అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్ బాబు మరియు ఫిజికల్ డైరెక్టర్ రెడ్డి వరప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపిక లు జరిగాయి. జిల్లాస్థాయిలో ఎంపికైన ఈ జట్లు ఈనెల 27న తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం లో జరిగే పోటీలలో పాల్గొంటారని అన్నమయ్య జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్ బాబు తెలిపారు. ఎంపికైన జట్లను విశ్వం విద్యాసంస్థల ఛైర్మన్ ఎం ప్రభాకర్ రెడ్డి, సీబీఎస్ఈ ప్రిన్సిపల్ రోజ్లిన్ ప్రియాలు అభినందించారు.

## ఉర్దూ భాష వికాసానికి శ్రీకారం



**నిమ్మనపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ 50 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ నూతన ఛైర్మన్ మహమ్మద్ ఫరూక్ షిబ్లి ఆధ్వర్యంలో ఉర్దూభాష విద్యా సాహిత్య,సాంస్కృతిక,వికాసానికి అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు జాతీయ ఉర్దూ ఉత్తమ అవార్డు గ్రహీత,నిమ్మనపల్లి జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల ఉర్దూ ఉపాధ్యాయుడు టి.అబ్దుల్ నాదిర్షా వలి పేర్కొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉర్దూ అకాడమీ అర్థ శతాబ్ది ఉత్సవాల "సురూర్ ఎ ఉర్దూ మహోత్సవ్ "ను పురస్కరించుకొని ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు ఐదు రోజులపాటు నిర్వహించడం అభినందనీయమన్నారు.ము స్లిం మైనారిటీలో ఉత్సాహం,ఉత్తేజం నింపేందుకు ర్యాలీలు ఆటల పోటీలు,వక్తృత్వ పోటీలు,వ్యాసరచన పోటీలు, కాలిగ్రాఫీ పోటీలు అలాగే జాతీయస్థాయి ఉర్దూ కవి సమ్మేళనం ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు.ఇందులో భాగంగా నిమ్మనపల్లిలో వందమంది ఉర్దూ పాఠశాల విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఉర్దూ భాషకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరింత కృషి చేయాలని కోరారు.

## బుక్కాయ పల్లెలో పశు వైద్య శిబిరం

**దువ్వూరు, డిసెంబరు 19, ప్రభాతవార్త:**

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కడప డి.ఎల్.డి.ఓ ఈవో డాక్టర్ రాజ తిమ్మారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బుక్కయపల్లె గ్రా మంలో శుక్రవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ లో భాగంగా కడప డి.ఎల్.డి.ఓ ఈవో డాక్టర్ రాజ తిమ్మా రెడ్డి ఆధ్వర్యంలో పశు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరం లో 35గేదెలు మరియు ఆవులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, 76దూడలకు నట్టల నివారణమందులు, 72సాధారణ చికిత్స, 156గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పశు సంవర్ధకశాఖ ఏడీ డాక్టర్ ఆర్.ధనుంజయరెడ్డి, ఇంచార్జి దువ్వూరు పశువైద్య అధికారి డాక్టర్ ఎస్.రవీంద్ర రెడ్డి, పశువైద్యశాల సిబ్బంది,ప్రాడి రైతులు, జీవాల సంరక్షకులు, రైతులు పాల్గొన్నారు.

## రిటైడ్ ప్రభుత్వ ఫెన్షనర్స్ లైఫ్ సర్టిఫికెట్లను సద్వినియోగం చేసుకోవాలి

### పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి





**బద్వేల్ అర్బన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త :**

బద్వేల్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అధ్యక్షులు రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అభినందన సభ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా అధ్యక్షులు రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ జాతీయ పెన్షనర్స్ డే సందర్భంగా పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది అని ఈ కార్యక్రమానికి పూర్తిస్థాయిలో సహకరించిన దాతలకు పెన్షనర్స్ కు అధికారులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, అందరూ కలిసికట్టుగా పని చేసి విజయవంతం చేసిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు, అలాగే రేపు నెల ఒకటో తారీకు నుండి లైఫ్ సర్టిఫికెట్లు ఆఫీసులోనే అందజేయడం జరుగుతుందని కావున రిటైడ్ పింఛనర్స్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య కోశాధికారి గంగన్న ఆర్గనైజేషన్ కార్యదర్శి రవీంద్రనాథ్ గౌరవ సలహాదారు గడి పులమరాజు ఉపాధ్యక్షులు పిచ్చయ్య ఆనందరావు ప్రసాద్ శ్రీరాములు రాఘవరెడ్డి చిన్నరాయుడు లక్ష్మీ నరసయ్య గ్రేసియస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం లక్ష్యంగా ప్రజాదర్బార్



**పోరుమామిళ్ల రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:**

ప్రజల సమస్యలను గుర్తించి, వాటికి తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా పోరుమామిళ్ల మండల కేంద్రంలో బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ రితేష్ రెడ్డి, మాజీ శాసనసభ్యురాలు కె. విజయమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అలాగే కాశి నాయన మండలం కేంద్రంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. మండలంలోని వివిధ గ్రామాలనుండి తరలివచ్చిన ప్రజల నుండి ఆయన స్వయంగా వినతులను స్వీకరించారు. మంచినీరు, రోడ్లు, విద్యుత్ మరియు ఇతర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన వినతులపై రితేష్ రెడ్డి అక్కడికక్కడే స్పందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో, ఆర్ఐ , ఎలక్ట్రికల్ ఏడీ, ఇతర శాఖల అధికారులతో మాట్లాడి, ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. య మాజీ ఎమ్మెల్యే కె. విజయమ్మ మాట్లాడుతూ, బద్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు రితేష్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని, ప్రజలు తమ సమస్యలను నేరుగా నాయకత్వానికి చెప్పుకునేలా ఇలాంటి వేదికలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## రెండు చుక్కలతో.. నిండు ఆరోగ్యం..!!



**చిట్వేలి, డిసెంబర్ 19, ప్రభాతవార్త:**

పల్స్ పోలియో రెండు చుక్కలతో అంగవైకల్యాన్ని అధికమించి, సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని పీహెచ్సీ వైద్యులు డాక్టర్ అన్సారి అన్నారు. డిసెంబర్ 21న నిర్వహించబోయే పల్స్ పోలియో కార్యక్రమం పై శుక్రవారం చిట్వేలి ప్రధాన వీధులలో వైద్య సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆదివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో 05 సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పక పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు.ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ, ప్రయాణాలలో ఉన్నను పోలియో చుక్కలను అశ్రద్ధ చేయవద్దన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయాలలో సంబంధిత గ్రామ ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు అందుబాటులో ఉంటారని వైద్యులు అన్సారి తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ విజయ్ కుమార్, పిహెచ్ఎన్ విజయ్ కుమారి, హెల్త్ సూపర్వైజర్ ఇస్మాయిల్ భాషా, ఎంఎల్ హెచ్పి లు, ఆశలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సుధర్షిణిని సన్మానించిన ఉపకులపతి

**రాజంపేట,డిసెంబర్19 ప్రభాతవార్త**



కడపకు చెందిన యువ రచయిత్రి సుధర్షిణి తత్రకల్లుకు అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ సాయిబాబా రెడ్డి ఘనంగా సన్మానించారు. యువ రచయిత్రి కుమారి సుదర్శని తత్రకల్లు రచించిన లెటర్స్ టు మై సెల్ఫ్ అనే పుస్తకం పాఠకుల మన్ననలు పొందుతోందన్నారు. కడప జిల్లాకు చెందిన సుధర్షిణి తత్రకల్లు ప్రస్తుతం రాజంపేటలోని అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో బీ.టెక్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. 2025 డిసెంబర్ 18న, అన్నమాచార్య విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. ఈ. సాయిబాబు,అలాగే కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. ఎం. సుబ్బారావుఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం తరఫున సుధర్షిణిని ఘనంగా సత్కరించారు.కవిగా ప్రసిద్ధిగాంచిన అన్నమాచార్యుని పేరుతో ఉన్న విశ్వవిద్యాలయంలో మరో యువ కవయిత్రి ఎదుగుతూ ఉండటం గర్వకారణమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. యువ రచయిత్రిగా సుధర్షిణి రచించిన తొలి పుస్తకం విద్యార్థుల మనస్సుల్లో మెదులుతున్న అనేక ఆలోచనలు, భావోద్వేగాలు, సందిగ్ధతలను ప్రతిబింబించేలా రచించబడిందనీ కొనియాడారు. ఆలోచనలతో నిండిపోయి దారితెలియని విద్యార్థులకు ఈ పుస్తకం స్పష్టతను, ఆత్మవిశ్వాసాన్ని, ప్రేరణను అందిస్తుందని రచయిత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## పనితీరు మెరుగు పరుచుకోవాలి

**పులివెందుల డిసెంబర్ 19 , ప్రభాత వార్త :**



ఆధునిక సాంకేతికను వినియోగించుకోవడం ద్వారా క్షేత్ర స్థాయిలో పనితీరును మెరుగు పరుచుకోవాలని, అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి మరియు డిజిటలైజేషన్‌కు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన అంగన్వాడీ సిబ్బందికి ప్రభుత్వం కేటాయించిన శామ్‌సంగ్ గెలాక్సీ 5జీ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జోగిరెడ్డి మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను వినియోగించు కోవడం ద్వారా క్షేత్రస్థాయిలో పనితీరు మెరుగుపడుతుందన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల పౌష్టికాహార వివరాలు, ఆరోగ్య సూచికలను ఎప్పటికప్పుడు నమోదు చేసేందుకు ఈ 5జీ ఫోన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రాచర్ డైరెక్టర్ అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ఆర్డీవో చిన్నయ్య, అధికారులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవలు విస్తృతం చేసేందుకే 5జి మొబైల్స్

### టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్ రాజు



అంగన్వాడి వర్కర్ కు 5జి ఫోన్ అందజేస్తున్న జగన్మోహన్ రాజు

**రాజంపేట, డిసెంబర్19 ప్రభాతవార్త**

గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా సేవలందించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆశా వర్కర్లకు 5జి ఫోన్ లు అందజేస్తుందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు అన్నారు. శుక్రవారం రాజంపేట స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో రాజంపేట,నందలూరు మండలాలకు చెందిన ఆశా వర్కర్లకు 5జి మొబైల్స్ ను చమర్తి అందజేశారు.గత వైకాపా ప్రభుత్వం ఇచ్చిన 4జి మొబైల్స్ సరిగ్గా పనిచేయలేదని,అందుకే కూటమి ప్రభుత్వం 5జి నెట్వర్క్ తో మొబైల్ ఫోన్స్ అందజేశామన్నారు.అదే విధంగా సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వానికి, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు,సిడిపిఓ నాగలక్ష్మి,సీనియర్ అసిస్టెంట్ ఏఎస్ యువరాజ్, ప్రాజెక్టు ఇన్స్పెక్టర్ రమేష్,సూపర్వైజర్లు రాణెమ్మ,నాగరత్నమ్మ,రాజంపేట నందలూరు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజానికి సహకరించాలి



**ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 19 ప్రభాత వార్త**

సర్వో దయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటి ఆధ్వర్యంలో పట్టణంలోని శాస్త్రినగర్ నందు శుక్రవారం పల్స్ పోలియో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న మాజీ శాసన మండలి సభ్యులు డాక్టర్ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ "నిండు జీవితానికి రెండు చుక్కలు" అన్న చందంగా ఈనెల 21వ తేదిన జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి తల్లి అప్పుడే పుట్టినబిడ్డ నుండి 5సంవత్సరాలలోపు పిల్లలకు అందరికి రెండు పోలియో చుక్కలు వేయించి వారి బంగారు భవిష్యత్తును కాపాడాలన్నారు. పోలియో రహిత సమాజానికి ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. అనంతరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సిర్డ్స్ ప్రెసిడెంట్ ఎమ్వి సుబ్బారెడ్డి,సభ్యులు గంగభవాని, రమణమ్మ, డిహెచ్ఈఓ శోభరాణి, హెల్త్ సెక్రటరీ ఉదయలక్ష్మి, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్" అవార్డు

**పీలేరు డిసెంబర్ 19 ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎకనామిక్ టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ప్రకటించడం పై పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పురం రామమూర్తి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ఏఎంసి కార్యాలయంలో జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి గాడిలోకి తెచ్చేందుకు కృషి చేస్తూ, గత 18 నెలల్లో వివిధ సంస్కరణలు అమలు చేసి, రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేలా రెట్టిపు ఉత్సాహంతో పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఇలాంటి అవార్డు పొందడం హర్షనీయమని అన్నారు. నాలుగవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో పాలనా సంస్కరణలు తెచ్చి, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా పెట్టుబడిదారులకు ఇచ్చే ప్రోత్సాహకాల కోసం అనేక పాలసీలను రూపొందించడం జరిగిందని తెలియజేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలందరూ అభినందనలు తెలియజేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి, పీలేరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు పాల్గొన్నారు.

## ఐబిఎం స్కిల్‌బిల్డ్‌పై అవగాహన సదస్సు

**పీలేరు డిసెంబర్ 19 ప్రభాతవార్త:**

పీలేరు ఎంజెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐబీఎం స్కిల్ బిల్డ్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఆ కళాశాల ఛైర్మన్ ఎంపీ అవినాష్ కుమార్ రెడ్డి తెలిపారు. స్థానిక ఎంజెఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో శుక్రవారం బెంగళూరుకు చెందిన 1ఎం1బి సంస్థ ఈ కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు వెంకట బాలాజీ, యోగేశ్వర్ ఐబీఎం స్కిల్ బిల్డ్ కార్యక్రమం గురించి, దాని ద్వారా విద్యార్థులకు అందించే శిక్షణా కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, ప్రాంప్ట్ ఇంజనీరింగ్ టెక్నాలజీల ప్రాముఖ్యత గురించి కూలంకుషంగా చర్చించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.ఎన్.వి నరసింహ రావు మాట్లాడుతూ విద్యార్థులందరూ నూతన టెక్నాలజీలు నేర్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతరులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

